

ప్రేరణ ప్రతిభ పోటీలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ కామర్స్ అసోసియేషన్, ఐపిఈ, కామర్స్ శాఖ ఆధ్వర్యంలో కామర్స్ విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహక సభ్యులు ఆచార్య ఆకుల రవి, డా కౌత శ్రీదేవి తెలిపారు. కార్యక్రమ కరపత్రాన్ని ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈనెల 14 నుండి 20వ తారీకు వరకు జరగనున్న కళాశాల స్థాయి పోటీలలో ఎంపికైన విద్యార్థులకు 16న విశ్వవిద్యాలయ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులను 23న జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి, ఓఎస్‌డిటువిసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్లు డా కె ప్రేమ్సాగర్ డా. మారం వెంకటరమణారెడ్డి శ్రీమతి అరుణప్రియ, నిర్వాహకులు ఆచార్య ఆకుల రవి, డా కౌత శ్రీదేవి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

మంగళవారం | మార్చి12, 2024 | www.navatelangana.com

డీఎస్పీని కలిసిన చైతన్య సంస్థల డీజీఎం

నవ తెలంగాణ -నల్గొండ టౌన్

నలగొండ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివరామిరెడ్డిని సోమవారం చైతన్య సంస్థల డీజీఎం సుధాకర్ తన సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛ అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైతన్య సంస్థల సిబ్బంది వగ్గు రాఘవేందర్, శేఖర్ వర్మ, శోభన్, లెనిన్, ఇన్చార్జులు మాధవి, ఉమా, స్వాతి, గీత, తదితరులు పాల్గొన్నారు.



పక్క చూపులు

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ వేడి పుట్టిస్తుంది. మొన్నటి వరకు అధికారంలో ఉండి టికెట్ కోసం పోటీ పడ్డ బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఆ పార్టీ నుండి పోటీ చేసిందుకు ముందుకు రావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీకి గ్రాఫ్ పడిపోవడంతో గులాబీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. తమ రాజకీయ భవిష్యత్తుని కాపాడుకునేందుకు కాంగ్రెస్, బీజేపీలో చేరేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి ఆదివారం కమలం పార్టీలో చేరారు. దీనితో ఉమ్మడి జిల్లాలో టిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. సైదిరెడ్డి పార్లమెంట్ టికెట్ ఆశించి బీజేపీ లో చేరారని ప్రచారం నడుస్తుంది. అదే బాటలో పారిశ్రామికవేత్త మాజీ ఎమ్మెల్సీ తెర చిన్నపరెడ్డి కూడా నడిచేందుకు సిద్ధమైనట్లు సమాచారం.



- పార్టీని వీడుతున్న బీఆర్ఎస్ నేతలు
- సైదిరెడ్డి బాటలో తెర
- చేరికలను వ్యతిరేకిస్తున్న జిల్లా కమలం నేతలు
- హస్తంలో చేరేందుకు గులాబీ నేతల ప్రయత్నాలు
- తేరుకున్న కేసీఆర్... జిల్లా నేతలతో అత్యవసర సమావేశం

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంట్ పరిధిలో బీజేపీ టికెట్ కోసం అభ్యర్థులు తీవ్రంగా పోటీపడుతున్నారు. ఎప్పటినుంచో పార్టీ నమ్ముకున్న వాళ్ళు టికెట్ వస్తుందని భరోసాతో ఉండగా ఇటీవల కాలంలో ఆ పార్టీలో ఇతర పార్టీల నాయకుల చేరికలతో జిల్లా కమలం పార్టీ నేతల్లో కలవరం మొదలైంది. చేరికలను ఆ పార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పుడు వచ్చిన వాళ్లకు టికెట్ ఇస్తే తమ పరిస్థితి ఏంటి అని ఎన్నో ఏళ్లుగా పార్టీ నమ్ముకుని ఉన్నామని పైగా తమపై తమ కార్యకర్తలపై అక్రమ కేసులను బనాయించిన నాయకులను పార్టీలోకి తీసుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి టికెట్ ఆశించి ఆదివారం బీజేపీలో చేరగా అతని రాకను జిల్లా బీ.ఉనీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. సైదిరెడ్డి బాటలోనే మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి నడుస్తాడని త్వరలోనే బీజేపీలో చేరుతారని ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇతను చేరికపై కూడా జిల్లా అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దీంతో తీర చిన్నపరెడ్డి పార్టీ మార్పు పై సందిగ్ధంలో పడినట్లు సమాచారం. నల్గొండ పార్లమెంటు స్థానానికి బీజేపీ తరఫున పెద్ద పోటీ నెలకొంది. ఆ పార్టీ నుంచి గొంగడి మనోహర్ రెడ్డి, నూకల నరసింహారెడ్డి, జితేందర్ కుమార్, బండారు ప్రసాద్, గోలి మధుసూదన్, రంజిత్ యాదవ్, పెరిక సురేష్ పోటీలో ఉన్నారు. ఇప్పుడు సైదిరెడ్డి కూడా ఎంపీ టికెట్ కోసం ఆ పార్టీలో చేరారు. ఎన్నికల్లో పోటీ ఇచ్చే పరిస్థితి ఆ పార్టీకి లేకపోయినప్పటికీ ఆ పార్టీలో టికెట్ కోసం పోటీ తీవ్రంగా నెలకొంది.

హస్తం గూటి కోసం గులాబీ నేతల ప్రయత్నాలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కొందరు గులాబీ నేతలు హస్తం గూటిలో చేరేందుకు ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నల్గొండ లేదా భువనగిరి పార్లమెంటు టికెట్ కోసం ప్రయత్నాలు చేసినా గుత్తా అమిత్ రెడ్డికి మాజీ మంత్రి తో పాటు సొంత పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు నేతలు వ్యతిరేకిస్తుండడంతో ఆ పార్టీని వీడేందుకు సిద్ధమైనట్లు సమాచారం. తన తండ్రి గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలి ఛైర్మెన్ ఉన్నప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికల్లో అమిత్ రెడ్డికి టికెట్ ఇప్పించుకోలేకపోయారనే అపవాద ఉన్నది. అప్పుడు కూడా మాజీ మంత్రి అడ్డుపడి టికెట్ రాకుండా చేశారనే ప్రచారం ఉంది. ఇప్పుడు పార్లమెంట్ టికెట్ ఆశిస్తే ఒక్క మాజీ ఎమ్మెల్యే తప్ప మిగిలిన మాజీ ఎమ్మెల్యేలందరూ అతని అభ్యర్థితత్వాన్ని వ్యతిరేకించటంతో ఇక గులాబీ పార్టీలో ఉంటే రాజకీయ భవిష్యత్తు ఉండదని ఆలోచనలతో హస్తం పార్టీ నేతలతో చర్చలు జరిపినట్లు సమాచారం. తాజాగా జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో అమిత్ రెడ్డి హైదరాబాదులో రహస్య మంతనాలు జరిగినట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ తరఫున నల్గొండ పార్లమెంట్ స్థానానికి రఘువీర్ రెడ్డి పేరును ఖరారు చేయగా భువనగిరి పార్లమెంట్ స్థానం తన కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని మంత్రికి చెప్పినట్లు సమాచారం. ఈ విషయంపై మంత్రి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అధిష్టానం సూచన మేరకే నిర్ణయం ఉంటుందని చెప్పినట్లు సమాచారం. అదేవిధంగా జిల్లాకు చెందిన మరికొందరు గులాబీ నేతలు త్వరలోనే ఆ పార్టీని వీడి హస్తం గూటిలో చేరుతారని అనే ప్రచారం జోరుగా నడుస్తుంది. ద్వితీయ శ్రేణి క్యాడర్ కూడా పార్టీలు మారేందుకు



ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ పార్టీలోనే కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

తేరుకున్న కేసీఆర్....జిల్లా నేతలతో సమావేశం

బీఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీలు మారుతున్న విషయంకేసీఆర్ దృష్టికి వెళ్లడంతో వెంటనే తేరుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఆ పార్టీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలను ముఖ్య నేతలను హైదరాబాద్‌కు పిలిపించుకొని సోమవారం తన నివాసంలో సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయాల పరిస్థితి తమ పార్టీ బలబలాలు, ఇతర పార్టీల బలబలాలను అడిగి తెలుసుకున్నట్లు ఆ పార్టీ నేత ఒకరు తెలిపారు. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి పార్టీ మారుపై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మారేందుకు గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. ఇంకా ఎవరైనా పార్టీలు మారే అవకాశం ఉన్నదా.... పార్టీ పట్ల అసంతృప్తి ఉన్న వారు ఎవరు అనే విషయాలను ఆరా తీసినట్లు సమాచారం. ఇప్పటికే నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను ఖరారు చేయడంతో ఈ రెండు నియోజకవర్గాలలో అభ్యర్థులను ఎవరిని పెడితే బాగుంటుందని అడిగి తెలుసుకున్నట్లు ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు.జిల్లాకు చెందిన ముఖ్య నేతలు ఎవరు పార్టీలు మారకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి మాజీ మంత్రికి వివరించినట్లు విశ్వసనీయ సమాచారం. వలసలను అడ్డుకట్టు వేసి ఉమ్మడి జిల్లాలో పార్టీని బలోపేతం చేసే విధంగా నాయకులు ప్రజల మధ్య ఉండాలని సూచించినట్లు సమాచారం. అందరి అభిప్రాయం మేరకు పార్టీకి ఉపయోగకరమైన అభ్యర్థులను త్వరలోనే ఎంపిక చేస్తామని ఆ పార్టీ నేతలకు చెప్పినట్లు సమాచారం.

సుప్రీంకోర్టు ఆదేశాలను

అమలు చేయడంలో ఎస్‌బీఐ విఫలం

- ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ -నల్లగొండటౌన్

సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు చేయడంలో ఎస్బిఐ విఫలం చెందారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని క్లాక్ టవర్ ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డగోలుగా తీసుకున్నదన్నారు. దీని ద్వారా వేల కోట్ల రూపాయలు బీజేపీ ఖాతాలో జమ చేసుకొని ఎన్నికల కోసం వాడుకుంటున్నారని తెలిపారు. ఎస్‌బీఐ వెంటనే ఈ బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ బి ఐ చైర్మన్ బిజెపికి నరేంద్ర మోడీకి లోపల సహకరిస్తున్నారని అందుకే సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. సుప్రీంకోర్టు వెంటనే వివరాలు ఇవ్వాలని ఆదేశించాలని డిమాండ్ చేశారు. లోక సభ ఎన్నికలకు ముందు దేశ ప్రజలందరికీ ఈ ఎలక్ట్రాన్లు బాండ్ల వివరాలు తెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఎండి సలీం, పి నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, మన్నెం బిక్షం, కుంభం కృష్ణారెడ్డి, వెంకన్న, సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, రవీంద్ర కుమార్, బ్రహ్మానందరెడ్డి, నరేశ్, పరిపూర్ణ చారి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుపై దృష్టి సారించాలి

- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ప్రభుత్వ ప్రాధాన్య పథకాల సత్వర అమలు పై దృష్టి సారించాలని కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈవారం సైతం ఎప్పటిలాగే ఫిర్యాదుదారులు వారి వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి, భూముల సమస్యలు, తదితర అంశాలపై ఫిర్యాదులను అందజేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఆయా శాఖలకు సంబంధించిన లబ్ధిదారుల కు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలనిసూచించారు. టి- ఎస్ ఐ పాస్, డిఐపిసి కింద వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. డీఐపీసీ కింద ఎస్సి, ఎస్టి యూనిట్లకు సుమారు 56 దరఖాస్తులు రాగా, వాటన్నిటిని పరిశీలించి సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

విద్యార్థులు లక్ష్యంతో భవిష్యత్ లో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హరిచందన అన్నారు. ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన భవిష్యత్ ప్రాణళిక పుస్తకాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పుస్తకం ఒక దిక్సూచిలా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుగు మధు, ఎల్లాచారి, గిరి, పవన్, నరేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పీ చందనా దీప్తి అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-కట్టంగూర్

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందంచడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని ముత్యాలమ్మగూడెం, పరడ, ఈదులూరు, మునుకుంట్ల, పందనపల్లి, అయి టిపాముల, బొల్లెపల్లి, ఇస్మాయిల్పల్లి గ్రామాల్లో రూ.30లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.1.58 కోట్లతోనిర్మించిన నూతన ఆసుపత్రి భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి పరిష్కరిస్తుందని తెలిపారు. ప్రతి రోజు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ కొండల్రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ లోకసాని వేణుగోపాల్రెడ్డి, ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్రావు, తహసీల్దార్ గగులోతు ప్రసాద్, వైద్యాధికారి శ్వేత, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, కాంట్రాక్టర్ కక్కిరేణి వెంకటేశ్వర్లు, నాయకులు పెద్ది సుక్కయ్య, బెజవాడ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నకిరేకల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ చేయమని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కడపర్తి, చందుపట్ల, మర్రురు, గోరింకలపల్లి, మంగళ పల్లి, తాటికల్ గ్రామాలలో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్, పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, నాయకులు నకిరే కంటే ఏసు పాదం, గాధగోని కొండయ్య, దాసరి వీరార్జున్ రెడ్డి, వలిశెట్టి స్వప్న, మిర్యాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు దేశ ప్రజల భవిష్యత్తుకు ఆధారం

- దేశానికి కమ్యూనిస్టులు అవసరం
- బీజేపీని ఓడించేందుకు కలిసికట్టుగా పోరాడాలి
- నియోజవర్గ స్థాయి సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ -మిర్యాలగూడ

జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశానికి దేశ ప్రజల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అనుదితి ఫంక్షన్ హాల్లో లెనినిజం.. పునాదులు అనే అంశంపై నియోజవర్గ స్థాయి స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తో కలిసి ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా జీవించే ఈ దేశంలో మతోన్మాద రాజకీయం జరుగుతుందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. మోడీ కార్పొరేట్లకు మాత్రమే ప్రజల సంపాదన దోచిపెడుతున్నాడని విమర్శించారు. ప్రస్తుతం దేశం ప్రమాదకరంలో ఉందని భవిష్యత్తులో మరోమారు మోడీ గెలిస్తే దేశం మరింత ప్రమాదకర స్థితిలో పడిపోతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఒకే దేశం, ఒకే మతం, ఒకే ఆహారం, ఒకే ఎన్నిక అమలకు వస్తుందని మోడీని ఓడించి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.బీజేపీ వ్యతిరేక ఓటు చీలకుండా దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని, బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పోరాడుతున్నామని చెప్పారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని ఎన్నికల్లో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషిస్తారని చెప్పారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేయని ఏకైక పార్టీగా కమ్యూనిస్టు పార్టీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, నూకల జగదీష్ చంద్ర, భవాండ్ల పాండు, వినోద్ నాయక్, పరుశురాములు, రాగిరెడ్డి మంగా రెడ్డి, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు గాదె పద్మ సత్యనారాయణ రావు, కృపాకర్ రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పాఠశాల సమయం ముగియకముందే తాళం వేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. సోమవారం దామరచర్ల మండలంలోని ప్రట్టలగడ్డ, తిమ్మాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల సమయం ముగియకముందే పాఠశాలకు ఉపాధ్యాయులు తాళం వేసి వెళ్లిపోయారని ఆరోపించారు. ఇక్కడ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువని ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌కు పంపారని అన్నారు. మారుమూలతండాలో విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారిందన్నారు. వెంటనే పాఠశాల ముగియక ముందే తాళం వేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకో వడంతోపాటు అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జగన్, సైదా, వీరన్ననాయక్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీతో రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 400 ఎంపీ సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులకు నోటిఫికేషన్‌లు వేయలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజల బాధలు తీరుతాయన్నారు. ప్రజలు ఆలోచించి నల్లగొండ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ఓట్లు వేసి 5లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాలోతు శివకుమార్, కాసాని విజయ్‌మాదవ్, కృష్ణానాయక్, కుర్ర నాగరాజుయాదవ్, వెంకటేష్, మున్నా, పవన్, బబ్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎన్జీ కళాశాల గ్రంథాలయానికి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ రమేష్, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మునీర్, కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ గ్రంథాలయాల అభివృద్ధిలో, యువత నైపుణ్యాభివృద్ధిలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. కళాశాల గ్రంథ పాలకులు డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణ కౌండిన్య, భాగ్యలక్ష్మి, వెల్దండి శ్రీధర్, వార్డ్ కౌన్సిలర్ ఖయుం బేగ్, బషీర్, అసిస్టెంట్ లైబ్రరియన్ మణెమ్మ, కళాశాల గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సంబరాలు

నవతెలంగాణ- నకిరేకల్

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 21 శాతం ఫిట్మెంట్ ప్రకటించడం పట్ల నకిరేకల్ నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో నకిరేకల్ మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి లను కలిసి సన్మానించారు. అనంతరం స్వీట్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు యం. ఏ. మన్నాన్, పల్స. వీరయ్య, నాగ చారి, జి ఎస్ రావు, పురం. పుల్లయ్య జాన్ రెడ్డి, ఎస్ కృష్ణ, సైదులు, లింగయ్య, రాఘవులు, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

- వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి



నవతెలంగాణ -చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామంలో సర్వే నంబర్ 132 ల్లో గల 9.20 ఎకరాల ప్రభుత్వ భూమిని ,ఇల్లు లేని నిరు పేదలకు ఇండ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆ సంఘం సభ్యత్వ క్యాంప్యాన్ ను ప్రారంభించి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగాడేరాబాబా కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ 9.20 ఎకరాలల్లో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఆర్రురి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు దేశగొని స్వరూప నరసింహ, వ్యకాస సంఘం మండల ఉపాధ్యక్షులు అర్రురి శంభయ్య, నెల్లికంటి నరసింహ, పంది నరేష్, నాతి కిరణ్, మెట్టు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులుగా ఓంకారం ,చంద్రశేఖర్ గౌడ్

నవతెలంగాణ- చండూరు



మండలంలోని ఉడతల పల్లి గ్రామానికి చెందిన కొరిమి ఓంకారం కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ పట్టణ అధ్యక్షులుగా అనంత చంద్రశేఖర్ గౌడ్ లను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హైదరాబాదులో వారి నియామకపత్రులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి దిశగా కృషి చేస్తూ ప్రభుత్వం అందించే 6 గ్యారంటీల్లా సంక్షేమ పథకాలు వివరించి ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిదారులకు అందే విధంగా చూస్తామని, తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి, దోటి వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, డాక్టర్ కోడి శ్రీనివాసులు , కో ఆప్షన్ సభ్యులు ఎం.డి సుజావుద్దీన్, గండూరి జనార్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఐఏఎస్ శరత్ సహకారంతో ఎస్ఎస్ సేవా సమితి సభ్యులు సోమవారం పరీక్షా ప్యాడ్‌లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలను బాగా రాసి పది జీపీ సాధించాలని కోరారు. కార్యక్రమంలో మట్టపల్లి శ్రీధర్‌గౌడ్, శశిధర్, బైరం గోపి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి, ఆయిల్ చోరీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రెండు ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులోని రాగి తీగలతోపాటు ఆయల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన దామరచర్ల మండలంలోని రాజగట్టు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం రాజగట్టు గ్రామ సమీపంలోని 25కేవీ సామర్థ్యం గల రెండు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులో నుంచి రూ.40వేల విలువగల రాగి తీగలు, ఆయిల్‌ను చోరీ చేసినట్లు తెలిపారు.

చిల్లేపల్లి పీఏసీఎస్‌చైర్మెన్‌గా మల్గిరెడ్డి రమణారెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్‌గా మల్గిరెడ్డి రమణారెడ్డి ఎన్నికయ్యారు.సోమవారం సహకార సంఘం ఎన్నికల అధికారి ఇందిరా సమక్షంలో చిల్లేపల్లి సహకార సంఘం చైర్మెన్‌గా రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మెన్‌గా గంగా రంగారెడ్డిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు 8 మంది హాజరయ్యారు.నూతన పాలక మండలిని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, చలసాని శ్రీనివాసరావు అభినందించారు.



2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

మంగళవారం | మార్చి 12. 2024 | www.navatelangana.com

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గంగరబోయిన వెంకన్న సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా కమలాకర్, సహాయ పర్యవేక్షకులుగా షేక్ బడే సాబ్ లు హాజరైనట్లు తెలిపారు.ఉపాధ్యక్షులుగా ఇండ్ల ప్రసాద్,కార్యదర్శిగా గుర్రాల భరత్, డైరెక్టర్లుగా ఇండ్ల వెంకన్న,ఇండ్ల శ్రీను, ఇండ్ల లింగయ్య,ఇండ్ల రవీందర్, గుర్రాల రఘు, ముదుపు సత్తయ్య లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలి

- ఎస్‌బీఐ చైర్మెన్‌ను అరెస్టు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ, మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఎస్‌బీఐ చైర్మెన్‌ను వెంటనే అరెస్టు చేసి,ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగ విలువలను దిగజార్చే రితిలో మోడీ ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ సంస్థల యజమానులతో కుమ్మక్కై రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రతి ఏటా కార్పొరేటు సంస్థలకు రుణాలను మాఫీ చేస్తుందన్నారు. ఇందుకు ప్రతిఫలంగా బీజేపీ ఈ కార్పొరేటు సంస్థల యజమానుల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో ఎస్బిఐ బ్యాంకు ద్వారా బీజేపీ,దాని మిత్ర పార్టీలు వేలకోట్ల రూపాయలను ఎన్నికల ఫండ్‌గా పొందుతున్నారని విమర్శించారు. దీంతో ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని,ఈ విధానం సరికాదన్నారు. పార్టీ కేంద్ర కమిటీ, ఇతర మేధావులు సుప్రీంకోర్టును ఇటీవల ఆశ్రయించడంతో ఈ ఎన్నికల బాండ్ల వ్యవస్థ విధానం సరి కాదని, దీన్ని రద్దు చేస్తూ ఇప్పటివరకు ఎస్బిఐ ద్వారా ఏ పార్టీకి ఎంత సొమ్ము ముట్టిందని, ఈ సొమ్మును ఎవరెవరు ఇచ్చారనే వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఎస్‌బీఐ బ్యాంకు చైర్మెన్ వ్యవహారశైలి సరికాదన్నారు. ఈ ఎన్నికల బాండ్ల విషయంలో జరుగుతున్న మోసాన్ని దేశంలో ప్రతి ఒక్క ప్రజాస్వామ్య వాది ఈ విధానాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, చెన్నబోయిన వీరయ్య, దేవరకొండ బాలయ్య, సిగ శీను,రవి, కొమ్ము విజయ్ కుమార్, సిగ పిచ్చయ్య, వజ్జె సైదయ్య, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో..



మద్దిరాలలో..



సూర్యాపేటలో..



నూతనకల్‌లో..

ఎస్‌బీఐ చైర్మెన్‌ను అరెస్టు చేయాలి

సూర్యాపేట : సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఎస్‌బీఐ చైర్మెన్‌ను వెంటనే అరెస్టు చేసి,ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక ఏపూరు బస్టాండు సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు నిర్వహించిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు.ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగ విలువలను దిగజార్చే రితిలో మోడీ ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ సంస్థల యజమానులతో కుమ్మక్కై రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రతి ఏటా కార్పొరేటు సంస్థలకు రుణాలను మాఫీ చేస్తుందన్నారు. ఇందుకు ప్రతిఫలంగా బీజేపీ ఈ కార్పొరేటు సంస్థల యజమానుల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో ఎస్బిఐ బ్యాంకు ద్వారా బీజేపీ,దాని మిత్ర పార్టీలు వేలకోట్ల రూపాయలను ఎన్నికల ఫండ్‌గా పొందుతున్నారని విమర్శించారు. దీంతో ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని,ఈ విధానం సరికాదన్నారు. పార్టీ కేంద్ర కమిటీ, ఇతర మేధావులు సుప్రీంకోర్టును ఇటీవల ఆశ్రయించడంతో ఈ ఎన్నికల బాండ్ల వ్యవస్థ విధానం సరి కాదని, దీన్ని రద్దు చేస్తూ ఇప్పటివరకు ఎస్బిఐ ద్వారా ఏ పార్టీకి ఎంత సొమ్ము ముట్టిందని, ఈ సొమ్మును ఎవరెవరు ఇచ్చారనే వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఎస్‌బీఐ బ్యాంకు చైర్మెన్ వ్యవహారశైలి సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, ఎల్గూరి గోవింద్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, చిన్నపంగా నరసయ్య, మేకన బోయిన శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండ మడుగుల చిన్న వెంకటేశ్వర్లు,సీఐటీయూ పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య, నాయకులు నగర కంటి నరసయ్య, మట్టయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ :సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా బీజేపీకి మోడీకి తొత్తుగా వ్యవహరిస్తున్న ఎస్‌బీఐ చైర్మెన్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు.అనంతరం బ్రాంచ్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,మండల నాయకులు బొజ్జ శ్రీను,గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, కూసుసైదులు, ముండ్లసంజీవ, పులసరి వెంకటముత్యం,తొట్లలింగయ్య, బాణాల విజయరెడ్డి,మున్న నాగమల్లు,తొట్ల ఆనంద్, కూసుకుంట్ల ప్రవీణ్,ఉప్పల రమేశ్, దేవరకొండ యాదగిరి పాల్గొన్నారు.

మద్దిరాల:ఎన్నికల బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి ఎస్‌బీఐ బ్యాంకును మోడీకి తాకట్టు పెట్టిన ఎస్‌బీఐ చైర్మెన్ వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, సీపీఐ నాయకులు పోలోజు సైదులు, దేవరకొండ యాదగిరి,దీకొండ ఉపేందర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.



అమరుల త్యాగాలు మరువలేనివి

- ఉద్యమాలకు ఊపిరి పోసింది జాజిరెడ్డిగూడెం
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ
- జాజిరెడ్డిగూడెంలో సీపీఐ(ఎం) కార్యాలయానికి శంకుస్థాపన

నవతెలంగాణ-అర్వపల్లి

అమరుల త్యాగాలు మరువలేనివని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.సోమవారం మండలపరిధిలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో అమరవీరుల స్మారక భవననిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు.నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో జాజిరెడ్డిగూడెం గ్రామం నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు.నాటి పోరాటంలో దొరలు, భూస్వాములు, రజాకారుల దాడులకు వ్యతిరేకంగా ఈ గ్రామంలో ప్రజలు నిర్వహించిన మహత్తరపోరాటం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో ఈ గ్రామంలో అనేకమంది అమరులయ్యారన్నారు.వారి ఆశయాన్ని కొనసాగించే క్రమంలో గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మాణం చేసుకొని పార్టీ ఆఫీసుకేంద్రంగా ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. పార్టీ కార్యాలయ నిర్మాణానికి ప్రజలందరూ విరివిగా విరాళాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్,జాజిరెడ్డిగూడెం గ్రామ కార్యదర్శి చిన్నబోయినవీరయ్య,శివ,వెంకన్న, కొమ్ము విజయకుమార్,దేవరకొండబాలయ్య,శిగ పిచ్చయ్య,శ్రీను,వి సైదయ్య,సరోజ,రవి,శిగ రవి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు నర్సింగ కృష్ణమూర్తి,నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,నర్సింగ శ్రీనివాస్‌గౌడ్,బింగి కృష్ణమూర్తి,దాసరి సోమయ్య,శిగ నసీర్‌గౌడ్,గుడిపల్లి సోమిరెడ్డి,కోటమర్తి మల్లయ్య,వడకాల బయన్న,పోలెబోయిన పెద్ద లింగయ్య,కీర్తి వెంకటేశ్వర్లు,కూర శంకర్, బోయపల్లి వీరసాములు, యోగానందం, బొబ్బలి లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

తొట్ల మల్సూర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రైతంగ పోరాట యోధుడు కల్లుగీత కార్మిక సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మండల తొలి మాజీ జెడ్పీటీసీ తొట్ల మల్సూర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కామ్రేడ్ స్మారక భవనంలో మల్సూర్ 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో 1924 వ సంవత్సరంలో మల్లయ్య కనకమ్మల తొలి సంతానం నిరుపేద గీతా కార్మికుల కుటుంబంలో జన్మించారన్నారు. చిన్నతనంలోనే పాలేరుగా జీవితాన్ని ప్రారంభించడంతోపాటు అప్పటి భూస్వాముల పెత్తందారీ విధానాలను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఏర్పడిన గుత్ప సంఘంలో సభ్యుడిగా తన 17వ ఏట ఉద్యమంలో చేరారన్నారు..అతని జీవిత చరిత్రను పోరాట చరిత్రను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) చేసే ప్రతి ఉత్సవంలో పాల్గొనాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట మండల కార్యదర్శి శంకర్‌రెడ్డి, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్తయ్య జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి, మండల నాయకులు బొజ్జ శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి ముండ్ల సంజీవ పులుసరి వెంకట ముత్యం, తొట్ల లింగయ్య,తొట్ల ఆనంద్, బాణాల విజయభాస్కర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్

నాగారం:మండలకేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తొట్ల మల్సూర్ 25వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పులుసు సత్యం,కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు, మహిళా సంఘం నాయకురాలు యశోద తదితరులు పాల్గొన్నారు.

జీపీకార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆఫీస్ ఇన్‌చార్జి అనిల్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏండ్ల తరబడి చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాడిన ఫలితంగానే 2018లో టీఆర్‌ఎస్ ప్రభుత్వం 8500 రూపాయిలు పెంచినట్లే పెంచి మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. దీంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా ఒకే కార్మికుడు అన్ని రకాల పనులు చేయటం వల్ల ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని అయన ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు నుండి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని.. కానీ ఇప్పటి వరకు 7 నెలలు నుండీ వేతనాలు లేక కార్మికులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.గ్రామ పంచాయతీ సిబ్బంది నీ పర్మినెంట్ చేయాలనీ 1వ పీఆర్సీ ప్రకారం 30శాతం వేతనాలు జీపీ కార్మికులకు ఇవ్వాలని కోరారు.కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, గ్రామ పంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అద్యక్షుడుధనియాకుల శ్రీను, సాగర్, మర్రిభిక్షం,రాంబాబు, వెంకన్న, అర్.నకిరేకంటి నర్సయ్య, విజయ్‌కుమార్, సైదులు, శ్రీనునాయక్, రజిని, వెంకటమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



తుది శ్వాస వరకు కాంగ్రెస్‌లోనే

- సీఐటీయూ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పార్టీ మారుతున్నట్లు తనపై జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నానని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదన్నారు. తనపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.ఇలాంటి భవిష్యత్‌లో పునరావృతం అయితే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. రాజకీయ ప్రత్యర్థులు తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.తనను బదనాం చేసే చర్యలు మానుకోవాలన్నారు.పార్టీ మార్పు ప్రచారం ప్రత్యర్థుల కుట్ర మాత్రమేనని కొట్టిపారేశారు.అదేవిధంగా కొన్ని మీడియాల్లో వ్యతిరేక వార్తలు వస్తున్నాయని ఎలాంటి కారణాలు చూపకుండా వార్తలు రాస్తున్న వారిపై పరువు నష్ట దావా వేస్తానని పేర్కొన్నారు.తన రాజకీయ ప్రయాణం తెరిచిన పుస్తకం అని తెలిపారు.ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పుడు పార్లమెంట్ టికెట్ పై హామీ ఇచ్చారని చెప్పారు.పార్టీ నిర్ణయం బాధగా ఉన్నా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిన్ననాటి మిత్రుడని ఆయనకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు.చివరి శ్వాస వరకు కాంగ్రెస్ , రేవంత్ తోనే ఉంటానని స్పష్టం చేశారు. కాగా నల్లగొండ పార్లమెంట్ టికెట్‌పై అధిష్టానం తనతో సంప్రదింపులు జరిపిందన్నారు. సముచిత స్థానం కల్పిస్తామని ఏఐసీసీ, టీపీసీసీ నుండి స్పష్టమైన హామీ ఉందన్నారు.ఈ సమావేశంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్లు షఫీఉల్లా, వెలుగు వెంకన్న, గోదాల రంగారెడ్డి, గట్టు శ్రీను,స్వామి నాయుడు, పిల్లల రమేష్‌నాయుడు, తండు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నీటిఎద్దడి నివారణకు పటిష్టచర్యలు చేపట్టాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వేసవి దృష్ట్యా నర్సరీలకు,నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలి,జిల్లాలో భూసమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరమంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లతతో కలిసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జీపీలలోని నర్సరీలు, అలాగే నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు.అలాగే గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని అన్నారు.పశువులకు నీటి తొట్ల లలో నీటి వసతి కల్పించాలని అన్నారు.ఈజీఎస్ కింద గ్రామాల్లో చేపట్టిన సీసీరోడ్లు,సీసీడ్రెయిన్స్, అన్ని పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు.పనులకు సంబంధించిన ఎఫ్‌టీఓలు జనరేట్ చేయాలని సూచించారు.అదేవిధంగా ధరణిలో ఫిజికల్ ఫైల్స్ తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలో పరిశీలించి అక్కడే పరిష్కరించాలని కలెక్టర్‌కు సంబంధించినవి మాత్రమే పంపించాలని తెలిపారు.ప్రజావాణిలో వివిధ భూసమస్యలపై 25 దరఖాస్తులు ఇతర సమస్యలపై 16 దరఖాస్తులు అందాయని మొత్తం 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్డీఓ మధుసూదన్‌రాజు,డీఎఫ్ఓ సతీష్‌కుమార్, డీఈఓ అశోక్, డీపీఓ సురేష్‌కుమార్, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ సమరయోధులుగా గుర్తించండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

1969 లో జరిగిన ప్రత్యేక తెలంగాణ పోరాట ఉద్యమంలో ఉద్యమ కారులను తెలంగాణ సమర యోధులుగా గుర్తించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు సోమవారం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీ నారాయణ, నియోజకవర్గ అధ్యక్షుడు ముత్తనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన అధ్యక్షతన 1969 తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వామ్యమైన ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఉద్యమాలు అన్నిటికి 1969 లో జరిగిన ఉద్యమమే గట్టి పునాది అన్నారు ఆనాటి ఉద్యమాల వల్లనే ఆ తదుపరి ఉద్యమాలు రావడం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగిందన్నారు.ఆనాడు ఉద్యమంలో అనేకమంది ప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేశారన్నారు నేడు తెలంగాణ వాళ్ళ ముఖ్యమంత్రిగా ఉన్నారంటే దానికి ఉద్యమ పునాది 1969 ఉద్యమమే అన్నారు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. దానికి నేడు ఫలితం అనుభవిస్తున్నారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో స్వాతంత్ర యోధులను గుర్తించిన మాదిరిగానే తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డు నివ్వాలన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామన్నారు.ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి,జిల్లా గౌరవ అధ్యక్షుడు కోడారి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కే విశ్వేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కూతురు కృష్ణమూర్తి, కె.సీతారాంరెడ్డి,శివాజీరెడ్డి, సంఘం నాయకులు పోనుగుపాటి వెంకటయ్య కందిమండ గోపాల్, వేముల వెంకటేశ్వర్లు, పుత్తూరువెంకటేశ్వర్లు, కామిశెట్టిశేషగిరి,పొనుగుపాటి వెంకటేశ్వర్లు,దొడ్డ సత్యనారాయణ ,పోతుగంటి సత్యం, సంకినేని వెంకటేశ్వర్లు,తెడ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) నాయకురాలు పిచ్చమ్మకు పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీపీఐ(ఎం) నాయకురాలు మండల పరిధిలోని చీదేళ్ళ మాజీ ఎంపీటీసీ,ప్రస్తుత కొక్కిరేణి పీఏసీఎస్ డైరెక్టర్ అంజనపల్లి పిచ్చమ్మ ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామంలోని తన నివాసంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏండ్ల వయస్సులో కూడా నిరంతరం ప్రజల కోసం తపించే నాయకురాలు పిచ్చమ్మ అన్నారు.ఆమె త్వరగా కోలుకొని తిరిగి ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయినరవి, సీఐటీయూ మాజీ మండల నాయకుడు కట్టెల విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



త్రికూటేశ్వర ఆలయంలో ఎస్ఐ ప్రత్యేకపూజలు

పెన్‌పహాడ్: మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని త్రికూటేశ్వర ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా ప్రారంభమై కొనసాగుతున్న జాతర ఉత్సవాలను ఎస్ఐ రవీందర్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఒగ్గు దేవయ్య, రమేశ్, గోవర్ధన్, సిబ్బంది సాయి ఉన్నారు.

కోదాడ మెడికల్ షాపుల్లో డ్రగ్స్ అధికారుల దాడులు

- రూ.33 లక్షల మందులు స్వాధీనం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో డ్రగ్స్ కంట్రోల్ డీజీ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు పలు మెడికల్ షాపుల్లో అధికారులు ఏక కాలంలో సోమవారం దాడులు చేశారు.9 మంది 4 బృందాలుగా ఏర్పడి మెడికల్ షాపుల్లో దాడులు నిర్వహించారు.ఇటీవల కోదాడ పరిసర ప్రాంతాలల్లోని మెడికల్ షాపుల్లో డ్రగ్స్ మోతాదు అధికంగా ఉండే దగ్గు మందు సీసాలు, టాబ్లెట్లను ఆబ్కారీ శాఖ, జిల్లా డ్రగ్స్ అధికారులు పట్టుకున్న నేపథ్యంలో దాడులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ దాడుల్లో సుమారు 33 లక్షల రూపాయల మందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాలుగు ఏజెన్సీలు ఒక ఆసుపత్రి పై దాడులను నిర్వహించారు. ఈ దాడులలో డిప్యూటీ డైరెక్టర్ రాజవర్ధనాచారి, నల్లగొండ ఏడి కే దాసు, ఖమ్మం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, సూర్యాపేట జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, నల్లగొండ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వర్, భువనగిరి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విన్, జనగామ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, హనుమకొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జై కిరణ్, ఖమ్మం జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.అనిల్ పాల్గొన్నారు.

14న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 14 దేశ రాజధాని ఢిల్లీలో జరిగే రైతు ఉద్యమానికి మద్దతుగా జిల్లాకేంద్రంలోని వాణిజ్యభవన్ చౌరస్తాలో జరిగే ధర్నా కార్యక్రమంలో రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.రైతాంగానికి మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరారు. రుణ విమోచన చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతుందన్నారు. వ్యవసాయ రంగ సంక్షోభానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కారణం తప్ప మరొకరు కాదన్నారు.ఎస్సారెస్పీ, సాగర్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐదు ఎకరాల వరకు రైతుబంధు రైతుల అకౌంట్ లలోజమ చేయాలని పేర్కొన్నారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కరువు మండలాలను ప్రకటించి కరువు సహాయకచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, పోరండ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని ఎస్సీ కాలని తొండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటుబుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరు లక్ష్మయ్య కోశాధికారి గాదరబోయిన సురేష్, మాజీ అధ్యక్షుడు రామచంద్రన్‌గౌడ్, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్‌రెడ్డి,ఉపాధ్యాయులు జి.మురళి, ఆర్.మల్లికార్జున్ గౌడ్, ఎం.అనిత, ఎస్‌కె.జానిబేగం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | మార్చి 12, 2024 | www.navatelangana.com

మున్సిపల్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి నూతన మున్సిపల్ చైర్మెన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లను సోమవారం న్యూ రామ్‌నగర్ కాలనీవాసులు ఆయన స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ రాంనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ చైర్మెన్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అనంతుల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సురేష్, కోశాధికారి గడ్డమీద పాండు, కార్యవర్గ సభ్యులు నీలం వెంకటేశం, గోదా శ్రీనివాస్, గౌటి రాజేష్, సత్యనారాయణ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కంతం నరేష్, శ్రీకాంత్, వెంకటాద్రిలు పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతరకు నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-భువనగిరి

భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ట్రైబల్ డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డికి సోమవారం తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకి రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాతరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వస్తారని తెలిపారు వారి సౌకర్యార్థం దీని కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుద్రాక్ష నరసింహ, మందలాపురం గోపాల్, వనం రమేష్, రాయపురం వెంకటేశ్వర్లు, కూతాడి సురేష్, పాత పల్లి నరసింహులు పాల్గొన్నారు.

గుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

- స్వస్తి వచనంతో మొదలు పెట్టిన అర్చకులు
- జ్యోతి ప్రజ్వలన చేసిన సీఎం రేవంత్ రెడ్డి





నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో ముందుగా పంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం విశ్వక్సేరాధన, స్వస్తి వచనం, రక్షాబంధనం కార్యక్రమాలు అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవం ప్రారంభమున స్వస్తినా ఇంద్ర వృద్ధాశ్రవ.. స్వస్తినో బృహస్పతి దాదతు అంటూ వేదమంత్ర పటణంతో ఆయా అధిష్టాన దేవత ఘనములను సాదరంగా ఆహ్వానించడమే స్వస్తి వచనమని అర్చకులు తెలిపారు. లోకాలకు శుభాలు కలగాలని ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని పంచరాత్ర ఆగమశాస్త్ర సారంగా వేదమంత్రాలు పటిస్తూ విశ్వక్సేన ఆరాధన నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. సర్వ కల్యాణ జనగం ఆయురారోగ్య ప్రదాయకం సకల సంపత్కరం లాంటి ఫలితాలు కలిగించే విశిష్ట వేడుకనే రక్షాబంధనం అని కూడా వారు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో సాయంత్రం మత్స్య గ్రహణం అంకురార్పణ చేపడుతారు. ఉత్సవాల మొదటిరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి బ్రహ్మోత్సవాల్లో మొదటి కార్యక్రమమైన స్వస్తి వచనాన్ని దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, ఈవో ఏం రామకృష్ణారావు, ఉపకార నిర్వహణ అధికారి దోర్బాల భాస్కర్, ఏఈవోలు గజ్వేల్ రఘు, గజ్వేల్ రమేష్ బాబు సూపరింటెండ్లు రాజన్ బాబు ఉద్యోగులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. నేడు ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీంతోపాటు అగ్ని ప్రతిష్ట చేపడుతారు. సాయంత్రం బేరిపూజ దేవత ఆహ్వానం కార్యక్రమాలు ఉంటాయి.

రంజాన్ ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

రంజాన్ మాసం రేపటి నుండి ప్రారంభమవుతున్నందున అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాల నిర్వహించాలని సూచించారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందుల సమాచారం ముందుగా తెలిపితే అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శాంతి సంఘ సమావేశంలో అడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, పంచాయితీరాజ్ ఇఇ వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ అధికారి యాదయ్య, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, జిల్లా ఫైర్ ఆఫీసర్ జయకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి. డిఎం సివిల్ సప్లయ్ గోపీకృష్ణ, తహశీలుదారు అంజిరెడ్డి, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, శాంతి సంఘ సభ్యులు బట్టు రామచంద్రయ్య, అతహర్, వై.అశోక్, మహ్మద్ తాహెర్, ఎంఎ వాహెద్. ఎండి ఫర్వేజ్ అహ్మద్, దేవరకొండ నర్సింహ్మాచారి. ఎండి లాయిఖ్ అహ్మద్, కే.దైవప్రసాదరావు, పిన్నింటి స్వామిదాస్, సయ్యద్ హైదర్ హుస్సేన్, సయ్యద్ రజాహుస్సేన్, సయ్యద్ కల్బే హుస్సేన్ పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షునిగా దుర్గయ్య



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడిగా తుమ్మలగూడెం గ్రామానికి చెందిన పల్లపు దుర్గయ్యను నియమిస్తూ ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం బాస్కర్ సోమవారం ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లపు దుర్గయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మండల అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం బాస్కర్, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

భువనగిరి అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్, ఇతర అభివృద్ధి పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగన్నగూడ చౌరస్తాలోని అంబేద్కర్ భవన్ పెండింగ్ లో వున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దొనకొండ వనిత, కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్, పోలిశెట్టి అనిల్ కుమార్, వడిచెర్ల కృష్ణ యాదవ్, పిట్టల బాలరాజ్, కుక్కదువు సోమయ్య, బీసుకుంట్ల సత్యనారాయణ, జంగిటి వినోద్, జంగిటి వినోద్, సాయి కిరణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బసవలింగేశ్వర స్వామి కల్యాణం



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

బసవలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు ఈ మహోత్సవంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, ఆలయ చైర్మెన్ మన్నే వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బోదాసు శీను, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పల్లెర్ల పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శి గంగాధర మురళి కృష్ణ సహాయ కార్యదర్శి బోదాసు ఈదయ్య సంయుక్త కార్యదర్శి జూపల్లి లింగస్వామి, కోశాధికారి ఎర్ర కొండల్ గౌడ్, కంబాలపల్లి సత్తయ్య యాదవ్ పిఎసిఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగోరుగంటి రవీందర్, కొసనం శేఖర్ యాదవ్, పల్లెల రమేష్ యాదవ్, సిద్దగోని లింగస్వామి గౌడ్, వెంకటేశం గార్లు పాల్గొన్నారు, అన్నదాతలు: కొత్త మైసయ్య గౌడ్, యాదమ్మ గార్లు, కొత్త శ్రీధర్ గౌడ్, లావణ్యలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని బాచుప్పల గ్రామానికి చెందిన మద్ది మల్లేష్ ఇటీవల ప్రమాదవశాత్తు ఇటీవల బైక్ పై నుండి కింద పడడంతో తలకి బలమైన గాయం ఏర్పడడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్‌లో బ్రెయిన్ సర్జరీ చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మల్లేష్‌ను ఎన్నారం గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది సోమవారం రూ.52 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎన్నారం పాఠశాలలో మల్లేష్ ఇద్దరు కూతుళ్లు చదువుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మానవత్వంతో వారి కుటుంబానికి ఎంతో కొంత అండగా నిలబడాలనే తపనతో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఇతర ఆప్త మిత్రులు కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నగేష్, సహకరించిన ధాతలు జహంగీర్, అరుణ, నర్సిరెడ్డి, విజయ, జ్యోతి, శేఖర్ పాల్గొన్నారు.

భువనగిరిలో పట్టపగలే చోరీ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరిలోని ఇందిరానగర్‌లో పట్టపగలే చోరీ జరిగింది. ఇటుకల స్వామి ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని బాధితులు తెలిపారు. విధుల నిమిత్తం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం వచ్చేలోపు ఘటన జరగడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలి



భువనగిరిలో..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీలకు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థలు కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారీ వ్యవస్థలు ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలు ఇస్తూ ఉంటాయని, వీటిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డబ్బులు చెల్లించి కొనుగోలు చేయవచ్చు అన్నారు. కొనుగోలు చేసిన బాండ్లను కార్పొరేట్ వాణిజ్య సంస్థలు తమ ఇష్టమైన పార్టీలకు విరాళం ఇవ్వవచ్చని తెలిపారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరి 15న కొట్టివేసిందన్నారు. 2019 ఏప్రిల్ 12 వరకు వివిధ రాజకీయ పార్టీలకు అందిన విరాళాల వివరాలను సుప్రీంకోర్టు అందించాలని ఆదేశించినప్పటికీ ఎస్బిఐ పట్టించుకోకపోవడం బిజెపికి ఏజెంట్‌గా మారిందన్నారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్యన మతం పేరుతో మతోన్మాదం ముసుగులో చీలికలు తీసుకొచ్చి ఐక్యతగా ఉన్న భారతదేశాన్ని విడగొట్టాలని కుట్ర చేస్తుందన్నారు. వీరితోపాటు ధర్నాలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ఎంఏ ఇక్బాల్, నాయకులు కొండ అశోక్, లావుడియ రాజు,ఎలంల వెంకటేష్, బందెల ఎల్లయ్య, ఎండి షరీఫ్, కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.



బీబీనగర్..

బీబీనగర్:

ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్‌బీఐ బ్యాంక్ పాటించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ సోమవారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల బాండ్ రాజ్యాంగ విద్యమని తీర్పు చెబుతూ ఆ బాండ్లకు సంబంధించిన వివరాలు అన్నిటిని మార్చి 6లోగా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్ బి ఐ బ్యాంకు విఫలమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, టంటం వెంకటేష్, బండారు శ్రీరాములు, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిదండ్రులు ఎక్కువ సమయం ఇవ్వాలి



- ప్రజాకవి ప్రముఖ వాగ్గేయకారుడు జయరాజ్

నవతెలంగాణ-చౌటుప్పల్

తల్లిదండ్రులు పిల్లలకు ఎక్కువ సమయం ఇవ్వాలని ప్రజాకవి, ప్రముఖ వాగ్గేయకారులు జయరాజ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన స్కూల్లో వార్షికోత్సవం, స్పోర్ట్స్ మీట్ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షత వహించారు. జయరాజ్ మాట్లాడుతూ మొబైల్ నుండి పిల్లలను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. విజ్ఞాన దర్శని రాష్ట్ర అధ్యక్షులు టి రమేష్ మాట్లాడారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జయరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్, సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, పాఠశాల డైరెక్టర్ అవ్వా రు గోవర్ధన్, ప్రజా కళాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ యాదాద్రిభువనగిరి జిల్లా జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెల్మ అశోక్ రెడ్డి పర్యవేక్షణలో చదువు యొక్క విలువలపై సైబర్ నేరాల గురించి అవగాహన కలిగించారు. సైబర్ క్రైమ్ జరిగితే డయల్ 1930,100, సిసి కెమెరాల ఉపయోగాలపై విలువైన వస్తువులు ఎక్కడ భద్రతపరచాలో పాఠశాల విద్యార్థులకు జాగృతి కళాబృందం ఇన్చార్జ్ బండ్ల కృష్ణ బోధించారు.ప్రస్తుతం జరుగుతున్న మోసాలపై పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బండ కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి ఉపాధ్యాయులు ప్రసాద్, నిర్మల మేరీ పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

వర్షాభావ పరిస్థితుల వలన వరిచేలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఎండిపోయిన వరిచేలను సోమవారం సీపీఐ(ఎం) అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో





సంస్థాన్ నారాయణపురంలో..

బోరుబావుల కింద 9,628 ఎకరాల వరి సాగు చేయగా ఇప్పటికే 50శాతం ఎండి పోయాయన్నారు. కరువును కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ అనడంలో అర్థం లేదన్నారు. ఎండిన వరి చేలను క్షేత్రస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు పర్యవేక్షించి రైతులకు నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. రైతు రుణాలను యుద్ధప్రాతిపదికన రుణమాఫీ చేయాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని శంకరయ్య,మండల కార్యదర్శి కేసిరెడ్డి యాదవ రెడ్డి,గంగాదేవి బిక్షపతి,పలువురు రైతులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్:

కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా వడపర్తి కత్వలోకి గోదావరి జలాలను అందించి ఇక్కడి ప్రాంత రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం



భువనగిరిరూరల్..

హనుమపురం గ్రామ పరిధిలో గల పంట పొలాలను గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరిశీలన చేసి అనంతరం స్థానిక తాసిల్దార్ అంజి రెడ్డికి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హన్మాపురం గ్రామ రైతు అయినా ముద్దం కొమురయ్యకు సంబంధించిన వరి పంట పూర్తిగా భూగర్భ జలాలు తగ్గి ఎండు దశకు వచ్చిందని దీనిని అధికారులు పరిశీలించి అట్టి రైతులు ఆదుకోవాలని అదేవిధంగా దాదాపు 100 నుండి 200 ఎకరాలకు పైగా వరి పంట భూగర్భ జలాలు లేక ఎండిపోయే అవకాశం వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా వడపర్తి కత్వలోకి గోదావరి సాగు జలాలను తీసుకొచ్చి చెరువులు కుంటలను నింపి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో వరి పంటలతో పాటు సాగు పంటలైన కూరగాయలు, పండ్ల తోటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ఏదునూరి మల్లేష్, కొండ అశోక్, పల్లెర్ల అంజయ్య, ఎల్లంల వెంకటేష్, మోటే ఎల్లయ్య, దండు గిరి, బందెల ఎల్లయ్య, బోడ ఆంజనేయులు, లక్ష్మయ్య, శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, తోటకూరి నాగరాజు, కుసుమ మధు, రైతులు ముద్దం కొమురయ్య, పైళ్ల సత్తిరెడ్డి, బొబ్బల నర్సిరెడ్డి, ముద్దం కిష్టయ్య, బండి మల్లయ్య జాన బాలకృష్ణ, కమ్మ శ్రీను, మోటే కిష్టయ్య సోమ మహేష్ ఆమనగంటి శేఖర్, నాగపురి బాలరాజు, దుర్గం స్వామి, దుర్గం నరసింహ, గుండ్ల అనంతరెడ్డి, శేఖర్‌లు పాల్గొన్నారు.



ఆలేరు టౌన్..

ఆలేరుటౌన్:

బోరు బావులు ఎండిపోయి, పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల దగ్గర సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం కుటుంబానికి 12 వేల ఇవ్వాలని , కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సభ్యత్వాని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ మిట్ట శంకరయ్య, వీర సారపు చంద్రయ్య సోమిరెడ్డి, దూసరి మల్లమ్మ ఎదునూరి సోములు, గుగులోతు రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్:

భూగర్భ జలాలు అడుగంటి యాసంగి సీజన్ ఎండుతున్న వరి పంటలను సర్వే చేసి రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం, సీపీఐ(ఎం), ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకులు, సీపీఐ(ఎం) నాయకులు, రైతులు ఎండిన వరి పంటను చేత భూనీ ధర్నా నిర్వహించారు. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చీరిక సంజీవరెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడారు. మండలంలోని గ్రామాలలోని ఎండిన వరి పంటలను రైతు సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించామన్నారు. ఎకరానికి 30వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతూ ఆర్డీఓ శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల, మున్సిపాలిటీ కార్యదర్శులు గంగాదేవి సైదులు, బండారు నరసింహ, సిఐటియు మండల కార్యదర్శి ఎండి పాషా, నాయకులు ఆకుల ధర్మయ్య, చేరిక అలివేలు, పొట్ట శ్రీనివాస్, కొండే శ్రీశైలం, రాఘవరెడ్డి, కొంత శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బాల్ నరసింహ, బోయ యాదయ్య జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ..

గుండాల:

చేతికొచ్చే టైంలో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో రైతుల ఎండిపోయిన వరిపంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య రైతులు దడిపల్లి నవనీత, దడిపల్లి సైదులు పాల్గొన్నారు.

వలిగొండ:

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నష్టపరిహారం కింద వరి పంట ఎకరానికి 30 వేల రూపాయలు పరిహారాన్ని అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి, కల్యూరి రామచందర్, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి,కొండే కిష్టయ్య నాయకులు రేపాక ముత్యాలు, రాధారపు మల్లేశం, పల్సం లింగం, బంధారపు ధనంజయ, దండెం నర్సిరెడ్డి, ఐతరాజు శంకరయ్య,కొండే నర్సింహ,కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

యాదగిరిగుట్ట:

వర్షాభావ పరిస్థితి వలన పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్ట పోయిందని, వారిని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. రైతులను



యాదగిరి గుట్ట..

ఆదుకోని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. అనంతరం తహసిల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి ,మండల



గుండాల..

కమిటీ సభ్యులు జోగు శ్రీనివాస్ ,నాయకులు బంద్రెడ్డి ఈశ్వర్ రెడ్డి ,పిఎస్ లింగం ,నూకల అరుణ ,దుడుక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలకు లీజ్ రద్దు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన చెరువులు కుంటల లీజులను రద్దు చేయాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు సోమవారం స్థానికంగా జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినప్పటికీ మత్స్యకారుల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. గత ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పేరుతో నాణ్యమైన పిల్లలు సరఫరా చేయకుండా కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరే విధంగా వ్యవహరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ ద్వారా న్యాయ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో సంఘం నాయకులు రాము, పిట్టల నాగేశ్వరావు , సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం చైర్మెన్‌గా రామచంద్రారావు

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని మిర్యాల గ్రామంలోని రెండో భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ చైర్మెన్‌గా గోరుగంటి రామచంద్రరావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, కాంగ్రెస్ నాయకుడు దరిపెల్లి వీరన్న తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ చైర్మెన్‌గా మంచు వెంకన్న, డైరెక్టర్లుగా ఏర్పుల కొమరమల్లు, కాసం ప్రసాద్, ఇరుగుదివ్య, కాట్ల రేణుక,కొమ్ము రవీందర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడుమన్నెం దశరథ, నాయకులు ఇరుగు కిరణ్, యామగాని రమేష్,వేల్పుల లింగయ్య గుణగంటి వెంకన్న, ఆనంతుల శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.



అంగన్వాడీల అవస్థలు..!



- ఎనిమిదేండ్లుగా రాని టీఏ, డీఏ బిల్లులు
- మూడేళ్లుగా రాని కూరగాయల బిల్లులు
- సంవత్సరం దాటినా రాని గ్యాస్ బిల్లులు
- మూడేళ్లుగా లేని రిజిస్టర్లు
- సొంత డబ్బులతో టీచర్లే రిజిస్టర్లు తయారు

నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వాలు, ప్రజాప్రదినిధులు, అధికారులు మారిన అంగన్వాడీ టీచర్ల బతుకులు మారడం లేదు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లు గత కొన్నేళ్లుగా అవస్థలుపడుతున్నారు.నాలుగు రోజులు పెదవూర, తిరుమల గిరి సాగర్, అనుముల, నిడమానూరు మండలాలలో 9 అంగన్వాడీ సెంటర్ల ను నవతెలంగాణ పరిశీలించింది. వాటిపై ప్రత్యేక కథనం..

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పెద్దవూర,తిరుమలగిరి సాగర్, అనుముల, నిడమనూరు మండలాలలో మొత్తం 245 అంగన్వాడీ కేంద్రాలలో 245 మంది అంగన్వాడీ టీచర్లు.12,279 మంది లబ్ధిదారులకు అంగన్వాడీ టీచర్ల పౌష్టికారం అందిస్తున్నారు.వీరందరికి 2015నుంచి ఇప్పటివరకు ఎనిమిదేళ్లుగా టీఏ, డీఏ బిల్లులు రాలేదు. మూడేండ్లుగా కూరగాయల బిల్లులు, ఏడాది గ్యాస్ బిల్లులు, మూడేళ్లుగా రిజిస్టర్లు ఇవ్వక అంగన్వాడీ టీచర్లే సొంత డబ్బులతో జిరాక్స్ సెంటర్ల లో ఒక్కో రిజిస్టర్ కు 300 చెల్లించి రికార్డులు తయారు చేయించుకొని రాస్తున్నామని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుల సంఖ్యనుబట్టీ సవత్సరానికి మూడు నుంచి నాలుగు సిలిండర్లు అవసరం. ఒక్కో సిలిండర్ కు డెలివరీ తో కలిపి 1100 లు. ఏడాదికి 3300 ల నుంచి 4400 సొంత డబ్బులు చెల్లించి టీచర్లు గ్యాస్ తీసుకుంటున్నారు.అయినా ఇప్పటివరకు బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.

-మూడేండ్లుగా ఇవ్వని రిజిస్టర్లు...

అనుముల ప్రాజెక్ట్ పరిధిలో 245 మంది మంది టీచర్లు వున్నారు వీరందరికి మూడేళ్లుగా ఐసీడీఎస్ నుంచి రిజిస్టర్లు ఇవ్వడం లేదని టీచర్లు వాపోతున్నారు.రెండవ నెంబర్ అనుబంధ పోషకాహర నిలువల పంపిణీ రిజిస్టర్, మూడో నెంబర్ ఆహార పోషకాహార రిజిస్టర్, నాలుగవ నెంబర్ పూర్వప్రాథమిక విద్య కు సంబంధందించిన మూడు రకాల రిజిస్టర్లు గత మూడేళ్లుగా ఇవ్వక ఒక్కో రిజిస్టర్ ఒక సంవత్సరానికి జిరాక్స్ లు తీసినందుకు 300 లు, మూడేళ్లుగా కేవలం ఒక రిజిస్టర్ 900 లు, ఇలా మూడు రిజిస్టర్ లకు 2700 లు,సొంత ఖర్చులు టీచర్లే భరిస్తున్నారు.అలాగే మూడేళ్లుగా కూరగాయల బిల్లులు పెండింగు లోనే వున్నాయి.ఇచ్చేనెలవేతనం మరుసటి నెల 20 తరువాత వేస్తున్నారని, ఇవిగాక పోషణ అభియాన్, బేటీ బచావో, భేటీ పడావో,మహిళ దినోత్సవాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు.ఆబ్యానర్లకు ఖర్చులు టీచర్లే భరిస్తున్నారు. సర్వేరిజిస్టర్లు లేక ఈ నెల మార్చి 5 వ తేది నుంచి ఇంటింటికి తిరిగి కాగితాలపై రాస్తున్నారు.అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లకు సకాలంలో జీతాలు అందడం లేదు. సెలవులు, పండుగలు అన్నది లేకుండా మండు వేసవిలో కూడా రెండు పూటలు బడి నడుపుతున్నారు.అయినా ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వారి బాధలు తీరడం లేదు. అద్దె భవనాలలో అరకొర వసతులు మధ్య అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. వారి సమస్యలు పాటించుకోక గాలికి వదిలేసి అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం దొంగలుగా ముద్రవేసి సెంటర్ల లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని చెప్పడం పట్ల అంగన్వాడీ యూనియన్లు, టీచర్లు ఖండిస్తున్నారు.సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12 న రాష్ట్ర వ్యాపంగా జిల్లా కలెక్టర్ లకు వినతిపత్రాలు అందజేయ నున్నారు.

-ఎనిమిదేళ్లుగా అందని టీఏ, డీఏల బిల్లులు

అంగన్‌వాడీ టీచర్లకు 2015 నుంచి టీఏ, డీఏలకు అతీగతీ లేకుండాపోయింది.. గతంలో ప్రతి నెలా రెండు మీటింగ్‌లకు రూ.400 చెల్లించేవారు. ఆ తర్వాత ప్రతి నెల ఒక సమావేశానికే టీఏ, డీఏ చెల్లిస్తామని అధికారులు ప్రకటించారు. ఒక్కో అంగన్‌వాడీ టీచరుకు కనీసం రూ.15 వేల వరకు టీఏ, డీఏ బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇక కూరగాయలు, వంట సామగ్రి, గ్యాస్ సిలిండర్లకు చెల్లింపులను అధికారులు అసలే పట్టించుకోవడంలేదని టీచర్లు, హెల్పర్లు చెపుతున్నారు. కూరగాయలకు మధ్యలో కొంత మొత్తం చెల్లించినా అది ఏ నెలకు సంబంధించిందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. గతంలో వారిసమస్యల గురించి నవతెలంగాణ లో కథనం వచ్చింది.అయితే వారి వాయిస్ కూడా రావడం తో మీడియా వారికీ తెలిపిన వారిపై ఐసీడీ ఎస్ అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడినట్లు కూడా తెలిసింది. దాంతో ఎన్ని సమస్యలు వున్నా ఎవరికీ చెప్పుకోలేక, చెపితే ఏమవుతుందోనని తీవ్ర మనోవేదన చెందుతున్నారు.

అదనపు శ్రమదోపిడీ

ఓటరు నమోదు, సర్వేలు, పల్స్ పోలియో, ప్రభుత్వ పథకాలపై ప్రచారం ఇలా అన్ని పనులు చేస్తున్నా కనీస వేతనం ప్రతి నెల అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పని చేస్తున్నా వేతనాలు పెంచడంలేదు.ప్రభుత్వం శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పని గంటలు పెంచినా వేతనాలు పెంచడం లేదని,ఇచ్చే వేతనములో గ్యాస్ కు,రికార్డులకు,సెక్టార్, మీటింగులకు,పోషణ అభియాన్,వంటి చాలా కార్యక్రమాలకు అంగన్వాడీ టీచర్లే సొంత ఖర్చులు భరిస్తున్నారు..ఇప్పటికైనా ప్రభుత్వం,ఐసిడిఎస్ అధికారులు వారికీ రావలసిన టిఏ, డిఏ,గ్యాస్, బిల్లులు, కూరగాయల బిల్లులు అలాగె మూడేళ్లుగా రికార్డులకు అయిన ఖర్చులు కూడా ఇవ్వాలని కోరుతున్నారు.

- అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు తెలిపాం- అనుముల ప్రాజెక్ట్ సీడీపీఓ

గంధం పద్మావతి

-అంగన్వాడీ టీచర్లకు ఎనిమిదేండ్లుగా టీఏ, డీఏ లు,మూడేండ్లుగా కూరగాయల బిల్లులు, మూడేండ్లుగా రికార్డులు, గ్యాస్ బిల్లులు రావాలి. ఈ విషయం పై ఉన్నాతాధి కారులకు తెలిపాం. బడ్జెట్ లేక పోవడం తో కొన్నేళ్లుగా బిల్లులు ఆలస్యమయ్యాయి. అలాగేఅంగన్వాడీ పక్కా భవనాలకు35,000 లు బాత్ రూంలకు కేటాయించారు. త్వరలో వాటిని పూర్తి చేస్తారు. గత కొద్దీ రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చారు.

తక్షణమే కులగణన చేపట్టాలి

- అప్పుడే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించవచ్చు
- యునైటెడ్ పూలే ఫ్రంట్, భారత జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-నల్లగొండటౌన్



కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన ప్రక్రియను చేపట్టాలని భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పుడు ప్రారంభిస్తేనే ఆరు నెలల్లో కులగణన పూర్తి చేయవచ్చని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 24వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీయే చెప్పిందని గుర్తు చేశారు. బీసీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.20వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని దీనిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటుకు ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని అల్టిమేటం జారీ చేశారు. అంతకుముందు గడియారం సెంటర్లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో యునైటెడ్ పూలే చైర్మన్ గట్టు రామచందర్ రావు, నాగార్జునసాగర్‌మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్, బీసీ నాయకులు జూలూరి గౌరీ శంకర్, రాజా రాం యాదవ్, బొల్లా శివకుమార్, దూది మెట్ల బాలరాజ్ యాదవ్, పల్లె రవికుమార్, పంకజ్ యాదవ్ , వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాగతం పలికిన జెడ్పీచైర్మెన్..

శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ని సోమవారం జిల్లా జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ గారు, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ జామాల్ గారు,కొండూరు సత్యనారాయణ, జాగృతి అధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-డిండి

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, హై స్కూల్ లో ఎస్ఎస్‌య ఐ ఆధ్వర్యంలో సోమవారం10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న దినేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతిలో ఉన్నత ర్యాంకులు సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్,



పోల వెంకటేష్ , అవుట మల్లేష్ , గడ్డమీది సాయి, చింతపల్లి నరేష్ , ఖయ్యూం, గెల్వయ్య అజయ్, అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, పెంటావతి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పని కల్పించాలి

- గంజి మురళీధర్

పతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



చేనేత సహకార సంఘాలలో మాస్టర్ వీవర్స్ దగ్గర పేరుకుపోయిన వస్త్రాల నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేత తీవ్ర సంక్షోభంలో అవస్థలు పడుతుందని ఆవేదన చెందారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర నగదును పెంచి అమలు చేయాలని కోరారు. చేనేత బంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటు ంబానికి 10 లక్షలు నగదు, రాష్ట్రంలోని అన్ని మగ్గాలకు అనుబంధ వృత్తులకు జియో టాగ్ వేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం శివయ్య, ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, మిర్యాల అశోక్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి శ్రీరంగం, గడ్డం దశరథ, ఏల శ్రీనివాస్, వృత్తి సంఘాల నాయకులు కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఉచిత విద్య,వైద్యం అందించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందించడంతోపాటు, కార్మికులకు ఇఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల గ్రామ కమిటీ సమావేశం పుట్టల రత్నం అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మోరిగాడి రమేష్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు లక్ష సైకిలు మోటర్లు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఇప్పుడున్న ప్రభుత్వం సంవత్సరానికి లక్ష సైకిలు మోటర్లు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వానికి కోరారు. పిల్లలకు సంక్షేమ బోర్డు ద్వారా ఉచిత విద్య వైద్యం అందే విధంగా ప్రభుత్వం



చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కిష్టయ్య పుట్ట రామనరసయ్య టంగుటూరు ఆంజనేయులు, చిలుకు యాదగిరి, పుట్టల చంద్రయ్య, రాజు, పాండు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని కనకదు ర్గమ్మ అమ్మ వారిని సోమ వారం ఎమ్మెల్యే వేముల వీరేశం దర్శి ంచు కున్నారు. అనం తరం వాటర్‌ట్యాంకర్‌ను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మిర్యా లగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు జడల పూలమ్మ చిన్న మల్లయ్య, బెల్లీ సత్తయ్య ,రెముడాల లింగస్వామి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మారగోని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వీరభద్ర స్వామి జాతరలో ఎమ్మెల్యే

నవతెలగాణ-దేవరకొండ

మండలంలోని ముదిగొండ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి జాతరలో సోమవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . జాతరలో భాగంగా శ్రీ వీరభద్ర స్వామి ఊరేగింపు తాడు లాగి ప్రారంభించారు. ఆయానవెంట ఎంపీపీ జానీ యదవ్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, పిఏసిఎస్ చైర్మన్లు జాల నర్సింహారెడ్డి, డాక్టర్ వెనుధర్ రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినెటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఛైర్మన్ దేవేందర్ నాయక్,కటేశ్వర రావు, బిక్కు నాయక్, పాప నాయక్, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, స్థానిక ఎంపీటీసీ జీవన్ రెడ్డి, నార్య నాయక్, వెంకటయ్య,భరత్, పాండు ,చరణ్, సాగర్, ఎం. రాజు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పాముకుంట ఐపీసీ చర్చిలో రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఐకాన్స్ అధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సమ్యూల్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ అద్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ గ్రామాలలో నిరుపేద విద్యార్థినులకు సైకిల్స్, బుక్స్, పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు చిన్ననాటి నుండి మంచి క్రమ శిక్షణను అలవర్చుకొని, పట్టుదలతో, ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థాయికి చేరుకోవలన్నారు. కెరియర్ గైడెన్స్, కౌన్సిలింగ్, హెల్త్ అవేర్నెస్, సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అలెక్స్ గంట, పర్ల్ గంట, అనిల్ కనపర్తి, రత్న సమ్యూల్, పాస్టర్ విన్సెంట్ సైమన్, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లదండ్రులు పాల్గొన్నారు.

యూనిఫైడ్ కౌన్సిల్ పరీక్షలో జయ విద్యార్థుల హవా

నవతెలంగాణ-కోదాడరూరల్



యూనిఫైడ్ కౌన్సిల్ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ లెవల్ సైన్స్‌టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో పట్టణంలోని జయ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల నుండి జాతీయ స్థాయిలో 100 లోపు 20 ర్యాంకులు సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.7వ తరగతి నుండి ఆలిండియా 15వ ర్యాంక్ కె.శ్రీచరణ్, 8వ తరగతి నుండి ఆలిండియా 50వ ర్యాంకు జి.లలితాదిత్య, 9వ తరగతి నుండి ఆల్ ఇండియా 37వ ర్యాంకు బి.అక్షయ్‌కుమార్, 10వ తరగతి నుండి ఆలిండియా 49వ ర్యాంకు జి లోకేష్, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయబృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొని తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు , శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు తెలిపారు. సోమవారం మండలపరిధిలోని బూరుగడ్డ, మాచవరం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య, ఉపకేంద్రం పల్లె, దవాఖానాకు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశముక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.పల్లె దవాఖానాతో ప్రజలకు వైద్యం సేవలందిస్తామన్నారు.బూరుగడ్డ, మాచవరం, కరక్కాయలగూడెం గ్రామాల్లోని ప్రజలకు ఈ ఆస్పత్రి ద్వారా సేవలు అందించనున్నట్లు వెల్లండించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి రెండు కోట్లతో సిటీ స్కాన్ ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. వంద పడకల ఆసుపత్రిలో ఐదు కోట్ల రూపాయలతో మెరుగైన వసతులు, భవన నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లండించారు.లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్య, ఉపకేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లండించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సాముల శివారెడ్డి, ఎండి నిజాముద్దీన్, దొంగరి సత్యనారాయణ, ఎరగాని బీక్షం, గడ్డం నాగయ్య, రాగం లింగయ్య, అజ్మత్తుల్లా, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి వీరనాగిరెడ్డి, ఉస్తెల గురువారెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ కమలాకర్, ఎంపీడీవో లావణ్య, డిప్యూటీ, డీఎంహెచ్‌వో నిరంజన్, డాక్టర్ పుష్పలత, ఇందిరాల రమకృష్ణ, ప్రత్యేక అధికారి తుమ్మల శ్రీనివాస్, ఎస్ఐ ముత్త య్య, ఎరగాని నర్సింహా రావు, బత్తిని వీరబాబు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్, మెస్‌కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా 7200 కోట్ల ఉపకార వేతనాలు బకాయిలుగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పాలన వంద రోజులు అవుతున్నప్పటికీ విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు అందజేయకపోవడం సరికాదన్నారు.ఒకవైపు యాజమాన్యాలు విద్యార్థులను ఫీజుల పేరుతో పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నార న్నారు. సంక్షేమవసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఎస్వీ ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చాలన్నారు. ప్రైవేట్ మరియు ఎఇడెడ్ కళాశాలలు విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాల యంలో ఎస్ఎఫ్ఐ బృందం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, అక్కినపల్లి వినయ్, యాతాకుల ప్రవీణ్, తాళ్ల వినయ్, విష్ణు తస్వేష్‌సిద్దు, తేజ, భాస్కర్, నరేష్, అర్జున్,ఆదిల్ ,విజయలక్ష్మి, సింధు, సబియా, హిందూ, నవ్య, సౌమ్య, అంజలి పాల్గొన్నారు.

నెలవంక దర్శనం



- ప్రారంభమైన రంజాన్ మాసం
- నెల రోజుల పాటు ఉపవాసాలు
- కళకళలాడుతున్న మసీదులు

నవతెలంగాణ-సూర్యాపేట

ముస్లిముల పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది.సోమవారం రాత్రి నెలవంక కనిపించడంతో ఒక్కసారిగా ముస్లిం కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లువెత్తాయి. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రాత్రి తరావీహ్ నమాజ్ సందర్భంగా జిల్లాలోని పలు మసీదుల వద్ద సందడి నెలకొంది. మంగళవారం సూర్యోదయానికి ముందు నుండే ఉపవాస దీక్షలు చేపట్టారు. రంజాన్ ఉపవాసాలకు సైరన్ మోగింది. సోమవారం రాత్రి ఆకాశాన నెలవంక కనిపించ డంతో రంజాన్ ప్రారంభమైనట్లుగా మసీదులలో సైరన్లు మ్రోగాయి. దీంతో రంజాన్ ముబారక్ అంటూ చిన్నలు, పెద్దలు ఆనందంతో ముబారక్ లు చెప్పుకున్నారు. ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు ముస్లింలు సన్నద్ధమయ్యారు. ఉపవాసలతో పాటు ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రంజాన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వ వివిధ శాఖలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. రంజాన్‌లో అత్యధికంగా వినియోగించే ఖర్జూరం, ఇతర పండ్ల విక్రయాల కోసం వ్యాపారులు సిద్ధమయ్యారు. రంజాన్ వంటకంగా భావించే హలీం,హరిస్ విక్రయాలకు వ్యాపారాలతో పాటు చిన్న చిన్న హెూటల్లు, కూడళ్ల వద్ద కూడా ప్రత్యేక దుకాణములు సిద్ధమయ్యాయి.అమీర్ అయినా గరీబ్ ఐన ఎంతో ఆర్భాటంగా జరుపుకునే ఈ పండగ షాపింగ్ కోసం, దుస్తులు,గృహాలంకరణ షాపులు కొత్త స్టాక్‌తో దర్శనమి స్తుంటాయి.

రంజాన్ నెలవంకతో...

హిజ్రీ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ మాసం ముగిసే చంద్ర దర్శనంతో ముస్లింలు రంజాన్ లోకి అడుగు పెడతారు. నెల రోజుల పాటు రంజాన్ మాసంలో ఉంటారు. ఆ నెల రోజుల పాటు ప్రార్థనలు, దీక్షలో ముస్లిములు నిమగ్నమవుతారు. సోమవారం నుండే రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు రాత్రి ఈశా నమాజ్ తర్వాత తరావీహ్ నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ నెలవంక కనిపించిన రాత్రి నుండి ప్రారంభించి నెల రోజుల తర్వాత తెల్లారి పండగ చేసుకునే ముందు కనిపించే షవ్వాల్ నెలవంకను చూసి ప్రత్యేక ప్రార్థనలను నిలిపివేస్తారు.

పంచసూత్రాలు..

ఇస్లాం ధర్మానికి మూలస్తంభాలు లాంటి 5 సూత్రాలు ఉన్నాయి. వాటిలో మొదటిది.. అల్లాహ్ తో పాటు ప్రవక్త మహమ్మద్ పై విశ్వాస ప్రకటన. రెండోది... రోజుకి 5 సార్లు తప్పనిసరిగా నమాజ్ చేయడం. మూడోది..రంజాన్ నెలలో తప్పనిసరిగా దీక్షలు నిర్వహించడం. ఈ మూడింటిని పేద, ధనిక తేడా లేకుండా విధిగా ఆచరించాలి. ఇందులో ఎవరికి మినహాయింపు లేదు. ఇక నాలుగవది జకాత్.. తమ సంపాదనలో కొంత భాగం రెండున్నర శాతం రంజాన్ మాసంలో పేదలకు దానం ఇవ్వడం ఆనవాయితీ. ఐదవది హజ్ యాత్ర చేయడం. మగ,ఆడా తేడా లేకుండా అందరూ ఈ సూత్రాలను పాటించాల్సిందే. మహిళలకు అశుద్ధత ఉన్న రోజుల్లో నమాజ్, ఉపవాసాల మినహాయింపు ఉంటుంది.

నమాజ్ ప్రాధాన్యం....

నమాజ్‌కు ఎంతో ప్రాధాన్యం. ముస్లింలు ప్రతిరోజు ఐదు సార్లు నమాజు చేయాల్సిందేనని ముస్లిం ప్రాథమిక సూత్రాలు ఫరజ్ చెబుతున్నాయి. అయితే ప్రతి నమాజులో ప్రాధాన్యం ఉన్న నమాజు ఫరజ్ తో పాటు ప్రాధాన్యం లేని నఫీల్ నమాజు కూడా కలగలిసి ఉంటుంది. తప్పనిసరిగా ఫరజ్,నఫీల్ నమాజ్ లు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. కాగా రంజాన్ లో మాత్రం కూడా నఫీల్ నమాజ్ కూడా ఫరజ్ నమాజ్ కంటే కూడా గొప్పదని ముస్లిం పండితులు చెప్తారు.

ప్రత్యేక నమాజులు....

మసీదులకు తాళాలు వేయకుండానే రాత్రింబవళ్లు తెరిచి ఉంచుతారు. నమాజు లో ఇమామ్ ద్వారా ఖురాన్ ని పఠించడం పుణ్య కార్యాలు గా భావిస్తారు. మనిషిలో క్రమశిక్షణ ఐక్యత సర్వమానవ , సౌభ్రాతృత్వం, సహనం, దానగుణాన్ని పెంపొందించే మాసం రంజాన్.

సహర్-ఇఫ్తార్ ఉపవాస దీక్షలు....

మండే ఎండలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతున్నాయి. ప్రధానంగా నడి ఎండలో వస్తున్న రంజాన్ మాసం తో ఉపవాస దీక్షకులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. ఉపవాస దీక్షలు ప్రారంభించడానికి ముందు తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో సహర్ చేస్తారు. ఆ సమయంలోనే వండుకున్న ఆహారాన్ని తింటారు. ఆ తర్వాత దినమంతా పచ్చి మంచినీళ్ల కూడా ముట్టకుండా గడుపుతారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇఫ్తార్ కు ఖర్జూరం, ఫలాలు తిని ఈ దీక్ష విరమణ చేస్తారు. దీంతో ఓ రోజు దీక్ష పూర్తి అవుతుంది. ఆ తర్వాత మళ్లీ సహర్ వేళ్ళ వరకు రాత్రి సమయంలో తినడానికి ఎలాంటి నిబంధనలు ఉండవు. ధూమపానం, జర్దా, పాన్ వ్యసన దారులు సైతం వాటి జోలికి పోకుండా దీక్షను సాగిస్తారు. రంజాన్ మాసంలో వచ్చే చివరి 10 రాత్రులు 5 రాత్రులను లైలతుల్ ఖద్ర్ అంటారు.ఆ అయిదు రోజుల్లోనే ఏదో ఒక రాత్రి ఖురాన్ అవతరించినట్లు అల్లః నుండి ప్రవక్తకు సందేశం వచ్చిందని ముస్లిములు నమ్ముతారు. దాంతో బేసి సంఖ్యలో వచ్చే ఆ అయిదు రాత్రిలో ముస్లింలు మసీదులలో గడుపుతారు. 30 రోజుల దీక్ష అనంతరం ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు.

మార్కెట్లు కళ కళ......

రంజాన్ మాసంలో అత్యధికంగా వినియోగించే ఖర్జూర పండ్లతో పాటు ఇతర పండ్లు ఫలాలతో ఇఫ్తార్ చేస్తారు. దానికోసం ముస్లింలు ఆయా ఫలాలను ఇఫ్తార్ కి ముందు మార్కెట్ నుండి తీసుకొచ్చి సిద్ధం చేసుకుంటారు. వివిధ అవసరాల నిమిత్తం గృహాలంకరణ వస్తువులు, ఇంటి ఫర్నిచర్ కొనుగోలు చేసి ఇండ్లను అందంగా తీర్చిదిద్దుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక ప్రార్థనలు ఖురాన్ పఠనంతో మసీదులు కల కలలాడగా... పండ్లు, ఫలాలు, వస్తువులు, దుస్తులతో మార్కెట్లు కళకళలాడుతుంటాయి.

రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు

ఎమ్మెల్యేజగదీశ్‌రెడ్డి,మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీమంత్రి దామోద ర్‌రెడ్డిలు వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ముస్లిం సోదర, సోదరీమణులంతా ఉపవాసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. దాన ధర్మాలకు రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తుందన్నారు.

కులసంఘం భవన నిర్మాణ కోసం ఎమ్మెల్యేకి వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి సమగర మోచి సంఘం వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి కుల సంఘం భవన నిర్మాణం కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రగిరి, వంశిక్రిష్ణ, ప్రధన కార్యదర్శి దేవరకొండమహేష్, చంద్రగిరి రవితేజ, కుల పెద్దలు చంద్రగిరి, సత్తయ్య, చంద్రగిరి ఆంజనేయులు, చంద్రగిరి బాలకిషన్, అలిసెరి వెంకటేష్ చంద్రగిరి సతీష్, సల్ల సుమన్, కానుకుర్తి నవీన్‌లు పాల్గొన్నారు.



మహిళలు పురుషులతో సమానంగా రాణించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని పంతంగి ఎంపీటీసీ సభ్యురాలు బోయ ఇందిరసంజీవ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగస్తులకు మాజీ ప్రజాప్రతినిధులకు సోమవారం మహిళా దినోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు గ్రామ కార్యదర్శి చింతల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎండిపోతున్న వరి పంటలు

- పశువులను మేపుతున్న పంట పొలాలు
- ఎండిపోయిన వరి పంటకు నష్టపరిహారంఏది?

నవతెలంగాణ-చివ్వెంల

గతంలో వలసబాట పట్టిన ప్రజలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంటల బాటపట్టారు.ఏటా రెండు పంటలు పండించి ఆర్థికంగా కొంత నిలదొక్కుకున్నామని ఆశించిన అన్నదాతకుఈ వేసంగి సాగు ఆవేదనే మిగిలింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కాల్వల నీళ్ల బంద్ అయ్యి. వేసుకున్న పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ హయాంలో కాల్వల్లో నీళ్ల రాక, సమయానికి కరెంట్ రాక రైతులు అరిగోసపడుతున్నామని అంటున్నారు.పొలం తడి పెట్టేందుకు నానాతంటాలు పడుతున్నామని,కండ్ల ముందే ఎండిన పంటను చూడలేక కన్నీళ్లు పెడుతూ తల్లడిల్లిపోతున్నారు. పొట్ట దశలోకి వచ్చిన పచ్చని పంటలను పశువుల మేతకు వదిలేస్తున్నారు. మండలవ్యాప్తంగా 22000 ఎకరాలలో వరి సాగుచేశారు. సుమారు సగం మంది రైతులు కాల్వ నీళ్లపైనే ఆధారపడి వరి నాట్లు వేశామని, కాని యిప్పుడేమో నీళ్ల రాక వరి ఎండిపోతుందని ఆవేదన చెందుతున్నారు.

మళ్ళీ మొదలైన కష్టాలు..

ఎప్పటిలాగే కాల్వ నీళ్లు వస్తాయని ఆశపడ్డ రైతులు వరి వరి సాగు చేశారు.ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు ఆగి ఆగి పోస్తున్నాయి. నీళ్ల సరిపోక వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. లక్షల రూపాయల పంటలు పండించినోళ్లమే తినడానికే మళ్లీ కొనుక్కొనే పరిస్థితి వచ్చిందని, బతుకుదెరువు కోసం పట్టణాల బాట పట్టవలసి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు.



ఎండిన పంటలకు నష్టపరిహారం అందేనా?

ఈ వేసంగి వరి పంట సాగులో వరి పంటకు నీళ్ల లేక పొలాలుఎండుతున్నాయి.కానీ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతుల కన్నీళ్లను పట్టించుకునే నాధుడే లేడని మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎండిపోయిన పంటలకైనా సర్వే నెంబర్ ఆధారంగా సర్వే చేసి నష్టపరిహారం మైన ఇప్పించాలని కోరుతున్నారు.

అప్పులే మిగిలాయి...రైతు బానోత్ సురేష్,బాద్యాతండా

నాలుగెకరాల్లో వరి సాగు చేసిన. సుమారు రూ.1.5లక్షల వరకు పెట్టుబడి అయ్యింది. పొలమంతా పొట్ట, ఈత దశలో ఉంది. . పూర్తిగా ఎండిపోయింది. ఏడేనిమిదేళ్లగా నీళ్ల కరువు లేకుండా ఉండేది. ఇప్పుడే ఇబ్బంది అయ్యింది. నష్టపోయిన రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదుకోవాలి.నష్టపరిహారం అందించాలి.

రైతాంగాన్ని ఆదుకోవాలి

తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు

కాల్వ ద్వారా నీళ్ల విడుదల చేయకుండా ముందే నిలుపుదల చేయడంతో వేసుకున్న పంటలన్నీ ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న పంటచేలను చూస్తే.. ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది.పదేండ్లుగా పంటలు పండించిన రైతులు ప్రస్తుతం కన్నీరుమున్నీర వుతున్నారు. పెట్టుబడిలేక అప్పుల పాలవుతున్న రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి. ఎస్సారెస్పీ ద్వారానీటిని విడుదల చేయాలి. ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించాలి. రైతు, కూలీలను ఆదుకోవాలి. ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెంటనే ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎలక్టోరల్(ఎన్నికల)బాండ్లను రద్దు చేస్తూ, వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ లు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ,ఆదేశాల మేరకు ఎస్బిఐ బాండ్ల వివరాలను వెల్లడించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్బీఐ ప్రజల బ్యాంకుగా కాకుండా బీజేపీ బ్యాంకుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. . బీజేపీ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు ఎస్‌బీఐని కూడా పెట్టుకున్నట్లు కనిపిస్తుందన్నారు. ఎన్నికల బాండ్లతో వేల కోట్లు వసూళ్ల చేసిన బీజేపీ తన బండారం బయట పడుతుందన్న భయం తోనే వివరాలు వెల్లడించకుండా ఎస్‌బీఐపై ఒత్తిడి చేస్తున్నట్టు విమర్శి ంచారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పరశురాములు, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, వినోద్ నాయక్, నాయకులు రొండి శ్రీనివాస్, దేశి రామ్ నాయక్, వెంకట రమణారెడ్డి, పిల్లుట్ల సైదులు, పాపా నాయక్, దయానంద్, వెంకటేశ్వర్లు,ఊర్మిల, పులమ్మ, బిక్షం,రామారావు, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.



బీజేపీ తీర్థం పుచ్చుకున్న టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

- అయోమయంలో నాయకులు,కార్యకర్తలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కారు దిగి కమలదళంలో చేశారు.దీంతో ఆయన్ను నమ్ముకుని ఉన్న నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఒక్కసారి షాక్‌కు గురయ్యారు.ఎవరితోటి సంప్రదించకుండా.. ఆలోచించకుండా నియోజకవర్గంలో ఉన్న టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల అభిప్రాయాన్ని సలహాలు, సూచనలుకూడా తీసుకోకుండా ఏకపక్షంగా బీజేపీలో చేరడంలోని ఆంతర్యం ఏంటో ఎవరికి అర్థం కాకుండా పోయింది.ఈయన చేరికతో టీఆర్ఎస్ మరింత భేజార్ అవుతుంది.ఇప్పటికే నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా నలమాల ఉత్తంకుమార్‌రెడ్డి గెలుపొంది రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకొని అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టారు. మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డిపై వ్యతిరేకత పెంచుకున్న కొంతమంది టీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరడం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కొంత కలిసి వచ్చింది. మరికొంతమంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మంత్రిగా ఉత్తంకుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తదుపరి మరికొంతమంది టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీ బలహీనంగా మారుతుంది.ఇప్పుడు ఏకంగా సైదిరెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో నియోజకవర్గంలోని ప్రజలు పలురకాలుగా చర్చించుకుంటున్నారు. టీఆర్ఎస్ నుండి నల్లగొండ నియోజకవర్గం ఎంపీ సీటు కోసం ప్రయత్నించి విఫలం కావడంతో అసంతృప్తికి గురై బీజేపీలో చేరారని, కొంతమంది లేదు ఆయన ఎమ్మెల్యేగా పని చేసిన సమయంలో వివిధ రకాల వివాదాలలో, పంచాయితీలోను, కేసులలోను ఉండడం వల్లనే ఆ కేసుల నుండి నుండి తప్పించుకోవడం కోసమే బీజేపీలో చేరారని మరికొంతమంది చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా తను నమ్ముకున్న కార్యకర్తను నట్టేటిలో ముంచి పోయాడని కొంతమంది టీఆర్ఎస్ నాయకులు అసహనం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికే బలహీన పడుతున్న టీఆర్ఎస్ పట్టు ఉన్న నాయకుడు, ఎమ్మెల్యేగా పనిచేసిన నాయకుడు సైదిరెడ్డి బీజేపీలో చేరడం నియోజకవర్గం లో నియోజకవర్గ పరిధిలో టీఆర్ఎస్ పార్టీకి పూడ్చుకోలేని నష్టం అంటున్నారు అదేవిధంగా కాంగ్రెస్‌కు కలిసివచ్చే సమయం అంటున్నారు. సైదిరెడ్డి చేరికపై పలు రకాల అనుమానాలు, చర్చలు జరుగుతున్నప్పటికీ స్పష్టత ఏమిటి అనేది సైదిరెడ్డి నియోజకవర్గానికి వచ్చిన తదుపరి తెలిస్తుందని చెప్పొచ్చు. జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి,మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, మాజీ సీఎం కేసీఆర్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తి బీజేపీలో చేరడం ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.అదేవిధంగా బీజేపీని ఎప్పటినుండో నమ్ముకుని ఉన్నటువంటి స్థానిక నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి,చల్లా శ్రీలతరెడ్డి, మరికొంత మంది పరిస్థితి బీజేపీలో ఏ విధంగా ఉంటుందో అని నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది.స్థానిక నాయకులను చర్చించి శానంపూడి సైదిరెడ్డిని బీజేపీలోకి తీసుకున్నారా లేదా రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు తీసుకున్నారా లేక సైదిరెడ్డి సొంతంగా బీజేపీలో చేరారా అనే చర్చ నడుస్తుంది.ఏది ఏమైనప్పటికీ గత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల్లో ఓడిపోయి ఆటు తర్వాత ఎమ్మెల్యే నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి,ఎంపీగా గెలుపొందడం, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు వచ్చాయి.ఈ ఉపఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సైదిరెడ్డి అనుకోకుండా బీజేపీలో ఎందుకు చేరాడన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇప్పటికే కొంతమంది టీఆర్ఎస్ గిరిజన సంఘం నాయకులు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి తమకు ఇవ్వాలని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.ఆయన పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా మరికొంతమంది కూడా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.



సమస్యల పరిష్కారం కోసం పోరాటం

నవతెలంగాణ -నాగార్జునసాగర్

సమస్యల పరిష్కారం కొరకు ప్రజల పక్షాన సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బా రామచంద్రయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ పార్టీ శాఖ సమావేశాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే బషీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో ఉన్న స్థానిక సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలనిన్నారు. నాగార్జునసాగర్ లో కృష్ణానది దగ్గరే ఉన్న గుప్పెడు తాగునీరు దొరకక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోయి నష్టాల్లో కూరుకుపోయారని పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ం నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ పార్టీ పైలాన్ శాఖను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ సభ్యులు పాప బత్తిని ఆనంద్ పాల్,బండారి వెంకటేశ్వర్లు,బండారి రోశయ్య, బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పైలాన్ శాఖ కార్యదర్శిగా బత్తుల గోవింద్ ఏకగ్రీవంగా ఎన్నిక నాగార్జునసాగర్ పైలాన్ శాఖ కార్యదర్శిగా బత్తుల గోవింద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సహాయ కార్యదర్శిగా ఎండి.యూసఫ్ ఎన్నికయ్యారు.

మహిళ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కళాశాల మహిళా ఉద్యోగినులు ప్రిన్సిపాల్ కె అరుణ ప్రియ కు, అనిత కుమారి, శ్రీమతి ప్రగతి, శ్రీమతి ధనలక్ష్మి కి, రిజిస్ట్రార్ ఆచార్య ఆరువాల రవి, ఓఎస్డి టు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ సమాజంలో మహిళల యొక్క భాగస్వామ్యం వారి త్యాగాలు వెలకట్టలేని వని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా వగ్గు సైదులు, హరి, డా జి పండరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



హైస్కూళ్లలో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

హైస్కూల్స్‌లో పెండింగ్ బిల్లు వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ఎస్‌కె.యాకూబ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని ఎమ్మెస్ భవన్‌లో వెంకటరమణ అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.హైస్కూళ్లలో పెరిగిన ధరల అనుగుణంగా మెనూ చార్జీ లు పెంచాలని కోరారు. గుడ్డుకి ఐదు రూపాయల చొప్పున ఇయ్యటం మూలాన ఏజెన్సీలు బయట ఆరు న్నరకు కొనాల్సి వస్తున్నదని, ఏజెన్సీలు ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు.హైస్కూళ్లలో ఐదు నెలలుగా బిల్లులు,మూడు నెలలుగా జీతాలు కూడా రావట్లేదన్నారు.వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరారు.ఏజెన్సీలకు గ్యాస్ సప్లై చేసి ఒక యూనిఫామ్ ఇచ్చి చాలా గ్రామాల్లో వంటగదుల నిర్మాణానికి వెంటనే శాంక్షన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, వెంకటరమణ, నాగమణి, సుజాత, జానకమ్మ,లలిత, గౌతమి, వెంకటరమణ, అంజయ్య,పుల్లమ్మ పాల్గొన్నారు.



మతాలను గౌరవించుకుంటూ పండగను నిర్వహించుకోవాలి

- మత ఘర్షణల ప్రేరేపిత వార్తలను నమ్మొద్దు
- అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నవతెలంగాణ-నల్గొండడెస్క్

భారత దేశం బిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వివిధ మత పెద్దలతో సోమవారం దేవరకొండ రోడ్డు లోని సపూర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో వుంటెనే అభివృద్ధి జరుగుతుంది అని వివరించారు.ముఖ్యంగా మత సామరస్యానికి ప్రతీకగా నల్లగొండ జిల్లా వుందని చెప్పారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు. వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు.పట్టణలలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు లేదా డయల్ 100 ఫోన్ చేసి తెలిపినచో వెంటనే సమ్యసను పరిష్కరిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్పి. రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, వన్ టౌన్ సత్యనారయణ, టూ టౌన్ సిఐ డానియల్, ఎస్సైలు, పట్టణ పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటికి వెళ్లి భూమి పట్టా చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని గన్యా నాయక్ తండా గ్రామానికి చెందిన ఆర్ ఫుల్ సింగ్ తండ్రి గెమ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో భర్త ఫుల్ సింగ్ పేరు మీద ఉన్నటువంటి 32 గుంటల వ్యవసాయ భూమిని భార్య రమావత్ లాలి అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఇంటిదగ్గర మంచానికే పరిమితమైంది. ఈ విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి ఎమ్మార్వో దివ్య రెడ్డి సోమవారం లాలి ఇంటికెళ్లి లాలి పేరు మీద విరాసత్ భూమి పట్టా చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎమ్మార్వో కి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ యాదవ్, ధరణి ఆపరేటర్ మహేష్ తదితరులు ఉన్నారు.



లైసెన్స్‌ను పూర్తిగా రద్దు చేసి కొత్త టెండర్ వేయాలి

- జాతీయ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి, డీఎంహెచ్ఓ కార్యాలయంలో అత్యవసర మందులను సప్లై చేసే ఎజెన్సీ వారు లైసెన్స్‌ను రద్దు చేసి కొత్త టెండర్ వేయాలని జాతీయ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ అవినీతికి పాల్పడుతూ ఏసీబీ అధికారులకు దొరికినప్పటి విషయంలో డ్రగ్స్ సప్లై చేసే ఏజెన్సీ మేనేజ్‌మెంట్ రాపోలు వెంకన్న ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం గత సంవత్సరం టెండర్ అయిపోయినప్పటికీ టెండర్ ను కొన సాగించడానికి సంబంధిత సూపరింటెండెంట్‌కు లక్షల్లో డబ్బులు ఇచ్చినట్లు తానే స్వయంగా చెప్పారని అన్నారు. లంచం తీసుకోవడం ఎంత నేరమో, లంచం ఇవ్వడం కూడా అంతే నేరం అనే విషయాన్ని గమనిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ వారి లైసెన్స్ ను రద్దు చేస్తూ వెంటనే టెండర్ వేయాలని డిమాండ్ చేశారు.



రైతు రుణాలు మాఫీ చేయాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా, వెంటనే రైతు రుణాలు మాఫీ చేసి, కొత్తగా పంట రుణాలు అందేలా చూడాలని ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ కోరుకుల కిష్టయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో సోమవారం ఆయన మాట్లాడారు.గత నెల రోజులుగా ప్రభుత్వం రైతుబంధు వేస్తున్నప్పటికీ, రైతులకు పూర్తిస్థాయిలో అందలేదన్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేందర్

నవతెలంగాణ-భువనగిరి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చందా మహేందర్‌ను నియమిస్తూ చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మాట్లాడుతూ బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. తన నియమానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి, రాష్ట్ర జిల్లా పట్టణ నాయకులకు, ప్రజా ప్రతినిధి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

మల్లికార్జున స్వామి కల్యాణ వేడుక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

జిల్లా కేంద్రంలో హుస్నాబాద్ గ్రామంలో జరిగిన శ్రీ మల్లికార్జున కల్యాణంలో టీపిసిసి డెలిగేట్ ఎక్స్ ప్లానింగ్ కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను శాలువాతో మేమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మటి పాండు దండ బోయిన హరినాథ్ యాదవ్ తుమ్మేటి హరినాథ్ తుమ్మేటి వెంకటేష్ తుమ్మేటి హరి సత్యనారాయణ ఈరేకర్ శ్రీనివాస్, సత్యనారాయణ మేకల నరసింహలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పది పరీక్ష ప్రశ్నాపత్రాలు

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలు మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు సోమవారం చేరినట్లు మండల విద్యాధికారి రాములునాయక్,ఎస్ఐ జూకురు సైదులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నాపత్రాలను స్టేషన్లో భద్రపరచి సబ్జెక్టుల వారిగా పరీక్ష కేంద్రాలకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.పరీక్షలను కట్టుదిట్టంగా నడపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి ఈనెల 18 నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెట్-2 ప్రశ్నాపత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచామని ఎంఈఓ బోయిని లింగయ్య సోమవారం తెలిపారు.మండలంలోని 4 పరీక్షాకేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 154 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా,22మంది విద్యార్థులు సప్లమెంటరీకి చెందినవారు,గిరిజన గురుకుల,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఒక్కో దాంట్లో 180 మంది చొప్పున,అదేవిధంగా మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 150 మంది విద్యార్థులు మొత్తం కలిపి 686 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్లుగా కొండగడుపుల యాకయ్య,అశోక్ రెడ్డి,ప్రభాకర్,అశోక్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా శ్రీనివాస్, వెంకట్, కృష్ణయ్య, సోమయ్య లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్ష పత్రాలను పటిష్ట బందోబస్తు మధ్య స్టేషన్‌లో లాకప్ రూమ్‌లో భద్రపరిచామన్నారు.

దశదినకర్మకు హాజరైన నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హోటల్ యజమాని సపావట్ వెంకటేష్ తండ్రి సపావట్ భిక్షం ఇటీవల మృతి చెందగా సోమవారం వారి దశ దినకర్మకు కాంగ్రెస్‌మండలఅధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పన్నాల మల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య,లింగారెడ్డి, కళ్లెం వెంకట్‌రెడ్డి, బంటు బద్రి, సాయి, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌లో పని చేసిన వారికి సముచితస్థానం కల్పిస్తాం'

నవతెలంగాణ-చిలుకూరు

మొదటినుంచి కాంగ్రెస్‌లో పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆ పార్టీ అధ్యక్షులు ఎస్కె సొందుమియా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడు తూ కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి ఆదేశానుసారం చిలుకూరు మండల కేంద్రంలో బాపూజీ శాఖ గ్రంథాలయ చైర్మెన్‌గా గరినే శేషగిరిరావు, కొత్తూరు రామాలయ చైర్మెన్‌గా పొందూరి రమేష్,కాలవ ఒడ్డున అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మెన్‌గా కొడారు వెంకటేశ్వర్లను నియమించామన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మెన్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.పార్టీలో అందరిని కలుపుకొని ముందుకు కొనసాగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎడవెల్లి పుల్లారావు, కొల్లు నాగయ్య, అలసకాని వెంకటయ్య, గంగిరెడ్డి నాగిరెడ్డి, దొంతగాని నర్సింహారావు, గురుస్వామి పాల్గొన్నారు.

లైంగికదాడికి గురైన బాలికకు సాయమందించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

రెండు రోజుల కిందట నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో అత్యాచారానికి గురైన మైనర్ బాలికకు ప్రభుత్వపరంగా సహాయం అందించాలని బీసీహక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటయ్య మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మీ శ్రీను, వెంకట్‌తో కలిసి సోమవారం నేరేడుచర్ల మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.అభం శుభం తెలియని 12 ఏండ్ల బాలికపై సుమారు 45 ఏండ్లు ఉన్న వ్యక్తి అత్యాచారానికి పాల్పడడం అమాను షమన్నారు. జరిగిన అన్యాయానికి నష్టపరిహారంగా ప్రభుత్వం కనీసం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.నిందితున్ని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో నేరేడుచర్ల పట్టణ ప్రాంతంలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా నిందితుడి పట్ల చట్టం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని వినతి

- హైకోర్టు స్టే ఉన్న అక్రమ నిర్మాణాలు జరిపారు

నవతెలంగాణ-కోదాడరూరల్

హైకోర్టు స్టే ఉన్నప్పటికీ మున్సిపల్ పరిధిలో గుడిబండ రోడ్డులోని మహేంద్ర షోరూం దగ్గరలో అక్రమంగా గది నిర్మాణం జరిపారని ఇదే విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లానని, తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణం తొలగించాలని కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడ మున్సిపల్ పరిధిలోని గుడిబండ రోడ్డులోని మహేంద్ర షోరూం దగ్గరలో సర్వేనెంబర్ 759, 762 లో గల భూమి కోర్టులో పరిధిలో ఉందని తెలిపారు .ఇట్టి వివాద స్థలంలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు జరపవద్దని , నోటీసులు జారీ చేశారని తెలిపారు. అయినప్పటికీ హైకోర్టు స్టేను అతిక్రమించి అట్టి స్థలంలో గది నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. నిర్మాణం జరుగుతున్న క్రమంలో కూడా మీకు ఫిర్యాదు చేశానని తెలిపారు. గది నిర్మాణం అనంతరం బయట ప్లాస్టింగ్ చేస్తున్నారని, పూర్తిస్థాయి చర్యలు తీసుకోకపోతే గది పైకప్పు కూడా వేయడానికి సిద్ధంగా ఉన్నారని, తెలిపారు. కావున అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాలను



తొలగించాలని కోరారు.

పనులు నిలిపివేసిన అధికారులు...

హైకోర్టు స్టే పరిధిలో సర్వేనెంబర్ 759,762 ఉన్నందున ఎటువంటి నిర్మాణాలు జరపవద్దని సోమవారం మున్సిపల్ అధికారులు గదినిర్మాణానికి సంబంధించి సిమెంట్ పనులు (ప్లాస్టింగ్) ను అడ్డుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని అధికారులు తెలిపారు.

ముగిసిన నాగులపహాడ్ జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని ప్రఖ్యాత, పురాతన నాగులపహాడ్ శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన జాతర ఉత్సవాలు సోమవారం రాత్రి పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాపోటీలు వాలీబాల్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు కోదాడ, తడకమళ్ల, తృతీయ, చతుర్థ బహుమతులు పిల్లలమర్రి, నాగులపహాడ్ టీంలు, కోలాటంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పాచ్యనాయక్ తండా, చిలుకూరు, తృతీయ, చతుర్థ బహుమతులు సింగోనితండా, ఎన్ అన్నారం టీంలు, కబడ్డీలో మొదటి, ద్వితీయ స్థానాలలో దోసపహాడ్, హుజూర్నగర్, తృతీయ, చతుర్థ బహుమతులు చిలుకూరు, నాగులపహాడ్ టీంలు గెలుపొందాయి. ఈ సందర్భంగా విజేతలకు ఎస్ఐ రవీందర్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సంకరమద్ది శ్రవణ్ రెడ్డి, కొండ జానకిరాములు, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, సంకరమద్ది దామోదర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్లు ఒగ్గు దేవయ్య, పోగుల జానయ్య, కమిటీ సభ్యులు సంకరమద్ది నిరంజన్ రెడ్డి, సంకరమద్ది పుల్లారెడ్డి, ఏపూరి నగేష్, ఎదుల రామిరెడ్డి, కుర్రి శ్రీనివాసు, కందుకూరి నరేష్, నారాయణ కృష్ణారెడ్డి, రాయిలి శ్రీనివాస్, నంద్యాల హరీష్‌రెడ్డి, మీసాల నాగయ్య, శ్రీనివాస్‌రెడ్డి,పీఈటీలు శ్రీనివాస్, మైసయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని పట్టణ ఎస్ఐ బాలకృష్ణ, హాస్టల్ వెల్ఫేర్ అధికారి వాణి జ్యోత్స్నఅన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ విజేతల అభినందన సభలో వారు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ పోరాటాలు ఉద్యమాలు కాకుండా బహుముఖ కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. రానున్న వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియకుల శ్రీకాంత్‌వర్మ, జిల్లా నాయకులు అక్కినపల్లివినయ్, కంపసాటి విష్ణు, విజయలక్ష్మివినయ్ అరుణ్ సాయి పృధ్వి వేణు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు మేతగా వరిపంట

నవతెలంగాణ-చివ్వెంల

ఖమ్మం -హైదరాబాద్ జాతీయ రహదారి (365) పక్కన వట్టి ఖమ్మంపహాడ్ శివారులో తెగుళ్ల సోకి, భూగర్భజలాలు తగ్గిపోవడం తో నీరులేక, వరి పొలం పూర్తిగా ఎండిపోవడంతో దానిని వదిలివేయడంతో అందులో మూగజీవాలు మేస్తున్న దృశ్యం 'నవతెలంగాణ'కు ు చిక్కింది.

పరీక్ష సామగ్రి పంపిణీ అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులకు ఉచితంగా పరీక్షసామగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుధాకర్ పీవీసీ ప్రొడక్ట్ ప్రయివేటు లిమిటెడ్ వారి సౌజన్యం సోమవారం స్థానిక శాంతినగర్‌లో గల మారుతీ విద్యానికేతన్ ట్రస్ట్ స్కూల్ లో 10 తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్షాసామగ్రిని ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఈనాటి సమాజంలో విద్య, వైద్య రంగాలకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని తెలిపారు.విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని సూచించారు.విద్యార్థులు అందరూ అన్నీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అక్షర ఫౌండేషన్ వారు చేస్తున్న విద్య, వైద్య, క్రీడా సాంస్కృతిక, సామాజిక, వృత్తి నైపుణ్య రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ సభ్యులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వం తరపున అక్షర ఫౌండేషన్ వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు, పెన్సిళ్లు, స్కెళ్ళు అందజేశారు. పాఠశాలకు రూ.8వేల గ్రంథాలయ పుస్తకాలను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహాదేవ్, అక్షర ఫౌండేషన్ చైర్మెన్ యాస రాంకుమార్‌రెడ్డి, బత్తుల దామోదర్‌రెడ్డి, రుద్రంగి కాళిదాసు, ఆరే శ్రీలత, శర్మ, మూర్తి, డా.మీలా సందీప్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ అందించడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమిస్తామని, 2008 డీఎస్సీ,బీఈడీ అభ్యర్థుల ఉద్యోగాలపై 12 న జరిగే క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని, జీఓ 317 సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన క్యాబినెట్ సభ కమిటీ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలపై సంఘాలతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించటం పట్ల టిఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి టీఎస్ యుటిఎఫ్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చల్లగుండ్ల సోమన్న, వీఎల్ఎన్.చార్యులు హర్షం ప్రకటించారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ సంఘాలు ఉండాల్సిందే. సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం చర్చించి అన్ని సమస్యలు పరిష్కరించుకుందామని భరోసా ఇవ్వడంతోపాటు సంఘాల గుర్తింపుపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారన్నారు.

తొట్ల మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తొట్ల మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఆయన 25వ వర్ధంతి సందర్భంగా గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు రేగట్టె లింగయ్య, జిల్లా నాయకులు తొట్ల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, గోపగాని రవి, దీకొండ రవి, తదితరులు పాల్గొన్నారు..

ఉద్యోగం లేదని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-డిండి

తనకు ఉద్యోగం లేక బతుకు బారమై మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన డిండి మండలంలో జరిగింది. స్థానిక ఎస్సై బి.రాజు తెలిపిన వివరాల ప్రకారం ...సోమవారం డిండి ప్రాజెక్టు లో ఒక గుర్తు తెలియని శవం ఉందని స్థానికులు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. అక్కడ గుర్తు తెలియని మగ శవం (30) డిండి ప్రాజెక్టు లో నీటిపై తేలి ఉందన్నారు. కొందరు జలర్ల సహాయంతో శవం ను బయటకి తీయించి సోదా చేశారు. అతని నెక్కరు లో అతని ఆధార్ కార్డ్ లభించింది. అది పరిశీలించగా నల్లగొండ జిల్లా మునుగోడు గ్రామానికి చెందిన చెరుపల్లి గిరీష్ అని తెలిసింది. అతని కుటుంబసభ్యులకు సమాచారం అందించి ఎంక్వైరీ చేయగా అతను గత కొద్ది కాలంగా ఉద్యోగం లేదని మానసికంగా చాలా బాధ పడుతుండేవాడు. శ్రీశైలం వెళ్తున్నా అని చెప్పి వచ్చి తిరుగు ప్రయాణం లో ఇలా ఆత్మహత్య చేసుకున్నాడని అతను సోదరుడు చెరుపల్లి కిరణ్ తెలిపారు. మృతుని సోదరుడు చెరుపల్లి కిరణ్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫిజియోథెరపిస్ట్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాన -చిట్యాలటౌన్

పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రంలో గత నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న ఫిజియోథెరపిస్ట్ పోస్టుకు ఆసక్తి కల అభ్యర్థులు మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని భవిత కేంద్ర నిర్వాహకులు బోయ శ్రీనివాస్, ఆవుల గీతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఫిజియో తెరపిస్టుకు ప్రతి విసిటింగ్ కు వెయ్యి రూపాయలు గౌరవ వేతనం స్టేట్ ప్రాజెక్టు నుండి అందజేయనున్నట్టు తెలిపారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-మర్రిగూడ

సీలింగ్ భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కుదాబాక్షపల్లి సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గతంలో నిరుపేద కుటుంబాలకు సీలింగ్ పట్టాలు ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ పట్టాలను తొలగించారని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుపేదలకు సీలింగ్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్,పొట్ట యాదగిరి,మేతరి యాదయ్యా, పున్నమ్ లక్ష్మయ్యా, మధగొని శ్రీశైలం, మునుకుట్ల గిరి, శ్రీనివాసు, దేవేందర్, యాదగిరి, మధు, గిరి, శుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అనంతరం నామమాత్రం కానున్న బీఆర్ఎస్

టీడీపీ నేత ఐలయ్య యాదవ్

నవతెలంగాణ-చండూర్

పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ నామమాత్రంగా నిలిచిపోతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. అబద్ధం మోస పు పునాదుల మీద నిలిచిన బిఆర్ఎస్ పార్టీ అధికారం పోయిన మూడు నెలలకే పెద్ద ఎత్తున ఇతర పార్టీలకు వలసలు వెళ్తున్నారన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవాలని కేసీఆర్ కుటుంబం ప్రయత్నం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే కాంగ్రెస్ ను కాపాడే అవకాశం ఉందన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ మెజార్టీ ఎమ్మెల్యేలు అందరూ కాంగ్రెస్ లో చేరుతారని పేర్కొన్నారు. టిడిపి అధికారం కోల్పోయి 20 సంవత్సరాలు అవుతున్న తెలంగాణలో పటిష్టమైన క్యాడర్ కలిగి ఉందని బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన మూడు నెలలకే మునిగిపోతుందని జోస్యం చెప్పారు. .ఈ సమావేశంలో పార్లమెంటు పార్టీ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, మండల అధ్యక్షులు ఎర్రజల్ల లింగయ్య, దోమల వెంకన్న, మోగుగుదాల పార్వతమ్మ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు పుప్పాల యాదయ్య,మంగి మహేష్,తోకల యాదయ్య,సీనియర్ నాయకులు బోడ బిక్షం తదితరులున్నారు.

జాతరకు ముస్తాబవుతున్న గంగా భవాని ఆలయం

ఆలయంలో కొలువుదీరిన గంగమ్మ తల్లి

నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రం లోని కోదాడ జడ్చర్ల,జాతీయ రహదారిపై మండలకేంద్రం లోని మార్కెట్ యార్డు పక్కన వెలసిన యాదవుల గంగా భవాని ఆలయం జాతరకు ముస్తాబవుతుంది. ఆలయం చుట్టూ మంగళవారం శుభ్రం చేశారు. త్వరలో బారీఎత్తున జాతర ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆలయం వద్ద ఏటా శివరాత్రి పండుగ తరువాత జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.ఈ ఆలయం ఏర్పాటైన నాటి నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి జరుగుతుందనీ గ్రామస్తులు యాదవుల ప్రగాఢ విశ్వాసం.జాతర సందర్భంగా ఆలయంలో దేవతా విగ్రహాలను రంగు రంగులతో అలంకరిస్తారు.జాతర రోజున ఆలయం వద్ద భక్తులు సందడి జాతర ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది.

బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

ఎస్పీ చందనాదీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం, శాలిగౌరారం ఎస్ఐ, సిబ్బంది సమన్వయంతో కట్టంగూరు గ్రామానికి చెందిన గాధగోని సైదులు, గాధగోని జానకి రాములు అశోక్ లేలాండ్ వాహనం నందు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ఆకారం గ్రామానికి చెందిన శ్యామల నాగరాజు వద్ద నుండి 93 బస్తాలు అనగా 46.5 క్వింటాలు బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా వాహనాన్ని పట్టుకున్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించి వారిపై కేసు నమోదు చేశారు. తెలిపారు.వీరి వద్దనుండి 46.5 కింటాల్ పీడీఎస్ బియ్యం, 90 వేల రూపాయల, అశోక్ లేలాండ్ ట్రాలీ, మారుతి సుజుకి ఆల్టో వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలైన గంజా, జూదం బెట్టింగ్, అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్‌లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేదప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్‌కు అవమానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్‌కు సోమవారం యాదాద్రిగుట్ట పైన స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అవమానం జరగడం చాలా విచారకరమని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ సోమవారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. పరమేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి అయిన బట్టి విక్రమార్కకు యాదాద్రిగుట్ట పైన ఆలయ అధికారులు గానీ సీఎంవో నుండి పంపించిన ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి దంపతుల ప్రక్కనే ఉప ముఖ్యమంత్రి విక్రమార్క గారిని కూర్చోబెట్టాలి కానీ ఈ నిబంధనలను పక్కనపెట్టిన ఆలయ అధికారులు రెడ్లు అయినటువంటి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డిలను పైన కూర్చోబెట్టి దళితులను ప్రత్యేకించి మాలలను అవమానించారని కాంగ్రెస్ పార్టీ దీనికి దళితులకు క్షమాపణ చెప్పాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దళితుల పట్ల అమితమైన ప్రేమ ఉన్నట్టు ప్రకటన చేస్తున్నాడని ఈ సన్నివేశాన్ని చూసిన ముఖ్యమంత్రి తన తీరు మార్చుకోవాలని పరమేష్ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి కోరారు.



మతోన్మాద బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలి

నల్గొండ పార్లమెంటు బీఎల్ఎఫ్ సదస్సులో రాష్ట్ర చైర్మెన్ నల్లా సూర్యప్రకాశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంటు ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసీపీఐయూ అభ్యర్థిని గెలిపించాలని ఆ ఫ్రంట్ చైర్మెన్ నల్లా సూర్య ప్రకాష్ కోరారు. పార్లమెంటు ఎన్నికల సన్నాహక సదస్సు మండలంలోని యాద్గార్ పల్లి లో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి అనుసరిస్తున్న కార్పోరేట్ ఆర్థిక విధానాలు వలన దేశం లో పేదరికం అసమానతలు పెరిగాయని, ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు దోపిడీ కి గురి అవుతున్నారన్నారు. తమ దోపిడీని కాపాడుకోవడానికి మతం, కులం ప్రాంతీయ అసమానతలను బిజెపి ప్రోత్సహించడం హేయమైన చర్య అన్నారు. అనంతరం ఎర్రజెండా,నీలి జెండా చే బూనిన కార్యకర్తలు వందలాది మంది యాద్గార్‌పల్లి నుండి మిర్యాలగూడ టైన్, నల్గొండ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, మారోజు సునీల్ కుమార్, పాండురంగాచారి, పోతుగంటి కాశీ, వస్కుల భరత్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలగడపలో పోషణ పక్షం కార్యక్రమం

నవతెలంగాణ- మిర్యాలగూడ

మండలంలోని అలగడప 1 అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మమత ఆదేశానుసారం కార్యక్రమం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య గురుంచి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ రాధిక అంగన్వాడి టీచర్లు సైదాబీ,అరుణ, మనెమ్మా,ఆశ వర్కర్లు రుక్మిణీ, టి అరుణ, తల్లులు పాల్గొన్నారు.



సన్మానం కార్యక్రమం

నవతెలంగాణ-శాలిగౌరారం

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం మనీమద్దె గ్రామానికి చెందిన పెరుమండ్ల రాములు పూలమ్మ ముగ్గురు కుమారులు ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించి కుటుంబానికి ,ఊరికి మంచి పేరు తీసుకొచ్చారు .పెద్ద కుమారుడు పెరుమండ్ల దశరథ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సేజ్ పోలీస్ రంగారెడ్డి పెరుమండ్ల వెంకటేశ్వర్లు, టీచర్ పెరుమండ్ల జలంధర్‌లను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫ్ ఎరిగేషన్ డిపార్ట్మెంట్ ఊరికి వచ్చిన సందర్భంగా చేయూతనిద్దాం ఫౌండేషన్ మెంబర్స్, గ్రామ యూత్ శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేయూతనిద్దాం ఫౌండేషన్ చైర్మన్ కారుపాటి అంబేద్కర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మందల అజయ్ కుమార్, ట్రెజరీ సిరుపంగి సాయికుమార్, గుండ్లపల్లి సాయి సందీప్, మరియు గ్రామ యూత్ దోంతూరి అనిల్, కత్తుల నవీన్, వడ్లకొండ ఉమేష్, కత్తుల నవీన్, సిరుపంగి నవీన్ పాల్గొన్నారు.

ఎకరానికి రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి

నవ తెలంగాణ -నకిరేకల్

ఎండిన పంటలు అంచనా వేసి ఎకరాకు ఇరవై ఐదువేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నకిరేకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగుచేసిన పంట పొలాలు తమ కళ్ళముందే నీరులేక ఎండిపోతున్నాయన్నారు. నష్టపోయిన పొలాలను పర్యవేక్షించి పంటనష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారంగా ఎకరాకు రూ .25 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పసుపులేటి సోమయ్య, అంబటి నర్సయ్య, బండారి మురళి, వెంకటయ్య పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజ్ వెంకటేశ్వర్లు, మహిళ రైతులు నారగొని లక్ష్మి, యాస శోభ, కందాల అండ లు, కనుకుల భారతమ్మ, కొడిదెల యాదమ్మ, లగిషెట్టి పద్మ పాల్గొన్నారు.


గురు మందిరంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని అచల గురు మందిరం వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కాసం దయానందం, గాంధీ, ఉపాధ్యక్షులు దేవరశెట్టి మధుసూదన్, పసుపర్తి సోమయ్య, ప్రధాన కార్యదర్శి శివకోటి, కోశాధికారి గుండా అనసూయ ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం బద్నాం

- ఏర్పాట్లలో చిన్న లోపాలతో పెద్ద నష్టం
- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి సురేఖలకు అవమానం అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు
- ఉన్నత వర్గాలకు పెద్ద సీట్లు బడుగు వర్గాలకు చిన్న సీట్లు అంటూ ప్రచారం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా దేవస్థానం అధికారులు చేసిన చిన్న చిన్న పొరపాట్లు ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి బదనాం తెచ్చిపెట్టాయి. ఆలయంలో దర్శనానంతరం వేద ఆశీర్వచనంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులతో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తంకుమార్ రెడ్డి లు దేవస్థానం ఏర్పాటుచేసిన పెద్ద పీటలపై కూర్చోగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దేవస్థాయ శాఖ మంత్రి కొండ సురేఖలు వారి పక్కన దేవస్థానం ఏర్పాటుచేసిన చిన్న పిటల పై కూర్చోవడం వివాదానికి దారితీసింది. ఉన్నత వర్గాల కు చెందిన మంత్రులు పైన కూర్చున్నారని బలహీన వర్గాల చెందిన ఉపముఖ్యమంత్రితోపాటు మంత్రి ని కింద కూర్చోబెట్టారని సోషల్ మీడియాలో వీడియోలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.దేవస్థానం అధికారులు ముందు చూపుతో వచ్చిన అతిథులను బట్టి పీటలు ఏర్పాటు చేస్తే ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదని అందుబాటులో పీటలు ఉన్న వేయకపోవడంతోనే ప్రతిపక్షాలకు అస్త్రం ఇచ్చినట్టు అయిందని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానం అదికారులు చేసిన పోరపాటు పై చర్యలు తీసుకోకుండా తమ పార్టి అందరిని సమానంగానే చూస్తుందని చేబుతూ ఆ తప్పు మావల్లే జరిగిందనే అర్థం వచ్చేలా చేస్తున్నారని సంబదిత దేవస్థానం అదికారుల పై చర్య లు తీసుకుంటే ఈ వివాదం కు ముగింపు పలికినట్టవుతుందని కోంత మంది కాంగ్రెస్ ను అబిమానించే వారు అంటున్నారు .యాదాద్రి పర్యటనలో ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి మంత్రులు సంతోషంగానే ఉన్న కింది స్థాయిలో ఉన్న ప్రజలు ఆశీర్వచనం వీడియోను చూసి నిజంగానే వారికి అవమానం జరిగినట్లుగా భావిస్తున్నారు నష్ట నివారణ చర్యలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని కొట్టి పడేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో సమన్యాయమే ఉంటుందని గతంలో ఉన్న ఫోటోలను కూడా వైరల్ చేస్తున్నారు.ఏది ఏమైనా దేవస్థానం అధికారులు చేసిన చిన్న చిన్న పొరపాట్ల వలన అటు ప్రభుత్వంతో పాటు ఇటు కాంగ్రెస్ పార్టీ కి ఈ వ్యవహారం ఎంతోకొంత నష్టం చేయక తప్పదని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ వ్యవహారం పై దేవస్థానం అదికారుల మాట మరోలా ఉంది. స్థానిక నాయకుల వల్లనే ఇటువంటి పరిస్థితి వచ్చిందని, పక్కనే పెద్ద పీటలు ఉన్న తేలేని పరిస్థితి ఉందని , ప్రముఖులు వచ్చినప్పుడు స్థానిక నాయకులు సమన్వయం తో ఉంటే ఇలా జరిగేది కాదని దేవస్థానం అదికారులు చెబుతున్నారు. కోంత మంది అత్యుత్సాహం తో ఇలాంటి ఘటన చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గాంధీ గుడిలో పోషణ పక్వాడా కార్యక్రమం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మండలంలోని పెద్దకాపర్తి సమీపంలో గల గాంధీ గుడిలో పోషణ పక్వాడ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ కవిత మాట్లాడుతూ మహిళలు పోషక పదార్థాలు వున్న ఆహారాలు తీసుకోవాలన్నారు. ఓట్స్‌తో తయారుచిసిన స్టాల్స్, కూరగాయల బతుకమ్మ, బాల్య సంరక్షణ మెటీరియల్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రోజా, పారిజాత పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కో ఆర్డనేటర్ సతీష్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూయూజే నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిండి

టీయూడబ్ల్యూజే డిండి మండల నూతన కమిటీ సోమవారం ఎన్నుకున్నారు. వివరాలు డిండి మండల టీయూడబ్ల్యూజే సర్వసభ్య సమావేశాన్ని మండల కేంద్రంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ యూనియన్ దేవరకొండ ఇన్‌చార్జ్ గిరిధర్ హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అవుట మల్లేష్, ఉపాధ్యక్షులుగా జటావత్ గణపతి, బల్మూరి సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా బలుమూరి ఆంజనేయులు, కార్యదర్శులు కాసుల ఐలేష్ చారి, ముడి లింగమయ్య, కోశాధికారి మూడవత్ పర్వతాలు, సలహాదారులు చిర్రా వెంకట్ రెడ్డి, ముడి శ్రీను, కార్యవర్గ సభ్యులు ఇమ్మడి చెన్నయ్య, పాత్లావత్ రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శివాలయ నిర్మాణానికి 50 వేల చెక్కు అందజేత

నవతెలంగాణ- శాలిగౌరారం

శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ 50 వేల 116 రూపాయల చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు సోమవారం అందజేశారు.శివాలయ నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం అదృష్టంగా ఉందన్నారు

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి

పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేసి కార్మికుల ఆదుకోవాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సుమారుగా ఐదు, ఆరు నెలల నుంచి బిల్లులు వేతనాలు, సుమారు 9 నెలల గుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలగాని యాదమ్మ, మేడి హంస జిల్లా నాయకులు,సంగీత, పంగరెక్క రూతు, చెరుకుపల్లి సత్తెమ్మ , చిలుముల మట్టమ్మ కాశ బోయిన సైదమ్మ, ఇందిరా, జగదాంబ, వెంకటమ్మ సైదమ్మ, మంగ లక్ష్మమ్మ, విజయ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకే ఉచిత విద్యుత్

- ప్రభుత్వ విపు బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ ప్రారంభించిందని రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా అక్కాచెల్లెళ్లకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్తు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్ కార్డుల కొరకు తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను సంప్రదించాలన్నారు. 5వందల రూపాయలకే గ్యాస్ పంపిణీ అక్క చెల్లెలకు అందజేస్తున్నామన్నారు. 10 సంవత్సరాల నుండి గత ప్రభుత్వాలు ఇల్లు లేని వారికి సంతృప్తి పరచలేదు అన్నారు. 100 నుండి 150 ఇండ్లు గొలనుకొండ గ్రామంలో కట్టిస్తాం అన్నారు.త్వరలోనే రైతులకు రుణమాఫీ, రైతుబంధు పూర్తిస్థాయిలో పడతాయని పేర్కొన్నారు. ఎవరు అపోహ పడవద్దు అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే కేంద్రం నుండి సైతం నిధులు వస్తాయన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం ఖజానా నుండి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి రోజుకు ఒక కోటి రూపాయలు చొప్పున తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నానని , 100 రోజుల్లో 100 కోట్లు తెస్తానన్నారు. నన్ను దీవించి గెలిపించిన మీ అందరికీ రుణపడి ఉంటాను అన్నారు.గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీకి ఇందిరమ్మ, రామ్ రెడ్డి పేర్లు పెట్టాలని సూచించారు.కాలనీ అభివృద్ధి కొరకు ముందస్తుగా నీటి సౌకర్యం కల్పిస్తానని , బోరు వేయిస్తానని చెప్పారు. వెంటనే ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించాలన్నారు. ముందుగా ఇల్లు నిర్మించుకున్న వారికి ఒక లక్ష రూపాయలు బహుమతిగా, తన సహాయం అందిస్తామన్నారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి, మరోచోట స్థలం కేటాయిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి , పీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఏసిపి రమేష్ కుమార్, ఎంపీపీ జి అశోక్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి దుప్పటి వెంకటేష్, కే వెంకటేశ్వరరాజు, సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్,బీ మగాని హరిబాబు, జూకంటి పౌలు, రాజు, సిఐ కొండలరావు, ఎస్ఐ జి వెంకట శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ- శాలిగౌరారం

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని శాలిగౌరారం జెడ్పీటీసీ ఎర్ర రణీలయాదగిరి అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అధికారులు రణీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ శిల్ప, వెంకటేశం,ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.